


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

మంగళవారం 16 ఏప్రిల్ 2024 10పేజీలు


## పత్తిపాక రిజర్వాయర్ నిర్మించి తీరుతాం..

- రైతులకు అండగా నిలబడతాం
- పెద్దపెల్లి ఎంపీగా వంశీని గెలిపిస్తేనే అభివృద్ధి
- ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు

**సూర్య -పెద్దపెల్లి రూరల్**

రైతుల కోసం పత్తిపాక రిజర్వాయర్ నిర్మించి రైతులకు అండగా నిలబడతామని ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు పెద్దపల్లి లోని స్వరూప గార్డెన్ లో స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అధ్యక్ష తన నిర్వహించిన (మిగతా 2లో)



## ఏసీబీ వలలో...

## మరో అవినీతి తిమింగలం

- డ్రైవర్ నుండి లంచం తీసుకుంటూ పట్టుబడ్డ డిపో మేనేజర్ శ్రీకాంత్
- డిఎం ను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపిన ఏసీబీ అధికారులు

**సూర్య, హుజురాబాద్**

ఏసీబీ వలలో మరొక అవినీతి తిమింగళం పట్టుబడింది.... హుజురాబాద్ డిపోలో పనిచేస్తున్న డ్రైవర్లను సస్పెండ్ చేయకుండా ఉండేందుకుగాను 30వేలు డబ్బులు డిమాండ్ చేసిన హుజురాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీకాంత్... 10వేలు ఇస్తా నన్ను సస్పెండ్ చేయకండని డ్రైవర్ రవీందర్ కాళ్ళ... వేళ్ళ పడ్డ కనికరించకపోవడంతో ఏసిబి అధికారులను ఆశ్రయించాడు. సోమవారం ఏసీబీ అధికారులు వలపన్ని హోటల్ లో రవీందర్ డబ్బులు ఇస్తుండగా పట్టుకొని అరెస్ట్ చేశారు. వివరాలలోకి వెళ్తే.... (మిగతా 2లో)





## సీతమ్మ చెంతకు సిరిసిల్ల చీర

**సూర్య సిరిసిల్ల టౌన్**



సీతమ్మకు నేయిస్తిమి చేనేత చీర భద్రాద్రి రామయ్య కళ్యాణంలో సీతమ్మ మురిసిపోయేలా భద్రాద్రి సీతమ్మ చెంతకు సిరిసిల్ల నేత కార్మికుడు నేసిన పట్టుచీర చేరనుంది.ఈనెల 17న భద్రాచలంలో జరగనున్న సీతారాముల కల్యాణానికి సిరిసిల్ల నుండి సీతమ్మకు పెళ్లి చీర పంపేందుకు సిద్ధమైంది.సిరిసిల్ల చేనేత కళాకారుడి మరో అద్భుత ప్రతిభ వెలుగులోకి వచ్చింది.ప్రతి సంవత్సరం శ్రీ సీతారాముల కళ్యాణానికి చేనేత కళాకారుడు వెల్ది హరిప్రసాద్ ఆనవాయితీగా సీతమ్మకు పట్టుచీర ఇస్తున్నాడు. అయితే ఈ చీరను తన మెదడుకు పదును పెట్టి అద్భుతంగా నేశాడు.చేనేత మగ్గంపై సీతారాముల కళ్యాణం జరిగే తీరు,చీర అంచులో భద్రాద్రి దేవాలయంలో ఉన్న సీతారాముల ప్రతిరూపాలు వచ్చే విధంగా నేశాడు.చీర మొత్తం శంకు చక్ర నామాలతో పాటు బార్డర్లో జైశ్రీరామ్ అనే నినాదం వచ్చే విధంగా

(మిగతా 2లో)





## ఓపెన్ స్కూల్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

### - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఏప్రిల్ 25వ తేదీ నుంచి మే రెండు వరకు జరుగనున్న ఓపెన్ స్కూల్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. ఎలాంటి (మిగతా 2లో)



## ధర్మ రక్షణ పోరాటాన్ని కొనసాగించండి

### - శృంగేరి పీఠాధిపతిని దర్శించుకున్న బండి సంజయ్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ధర్మ పరిరక్షణ, గోసంరక్షణ కోసం సమాజాన్ని సంఘటితం చేయడంలో ముందుండాలని శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతి స్వామి ఎంపి బండి సంజయ్ కుమార్‌ని ఆశీర్వదించినారు. బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ ఈరోజు శృంగేరి పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ విధుశేఖర భారతి స్వామి వారిని (మిగతా 2లో)



# ఏసీబీ వలలో... మరో అవినీతి తిమింగలం

*(మొదటి పేజీ తరువాయి)*

హుజురాబాద్ ఆర్టీసీ డిపోలో డ్రైవర్ గా పనిచేస్తున్న తాటికొండ రవీందర్ ఫిబ్రవరి 12న తన బంధువులు మృతి చెందడంతో ఫోన్ లో సమాచారం అందించి విధులకు గైరాజరయ్యాడు. మరుసటి రోజు డ్యూటీ కి హాజరైన రవీందర్ ను డిపో మేనేజర్ శ్రీకాంత్ డ్యూటీకి అనుమతించలేదు. రెండు రోజుల పాటు డ్యూటీకి అనుమతించని డిఎం శ్రీకాంత్ ఫిబ్రవరి 15న చార్జ్ షీట్ ఇచ్చారు. ఈ విషయమై రవీందర్ డిపో మేనేజర్ శ్రీకాంత్ ను బతిమిలాడినప్పటికీ 30 వేల రూపాయలు డబ్బులు ఇస్తేనే నిన్ను సర్వీస్ నుండి తొలగించకుండా ఉంటానని డిమాండ్ చేశాడు. ఈనెల 10న హన్మకొండలోని వికాస్ పాఠశాల వద్దకు డిఎం శ్రీకాంత్ రమ్మని వెల్లిన రవీందర్ పదివేల రూపాయలు ఇస్తాను సస్పెండ్ చేయకండి కాళ్ళ వెళ్ళ పడ్డాడు. అయినప్పటికీ మిగతా 20 వేల రూపాయలు ఇస్తేనే సరి లేకుంటే సస్పెండ్ చేస్తామని చెప్పడంతో గత్యంతరం లేక రవీందర్ వరంగల్ ఏసీబీ



అధికారులను ఆశ్రయించాడు. వారి సూచనల మేరకు వారిచ్చిన డబ్బులను హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని మాన్విత హెూటల్ లో శ్రీకాంత్ కు రవీందర్ ఇచ్చాడు. వెంటనే ఏసీబీ అధికారులు అతని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. తర్వాత హుజురాబాద్ డిపో కార్యాలయానికి తీసుకొని వచ్చి రికార్డులను తనిఖీ చేశారు.

**డిఎం శ్రీకాంత్ అరెస్ట్....**

తన వద్ద పనిచేస్తున్న డ్రైవర్ రవీందర్ వద్ద డబ్బులు డిమాండ్ చేసిన శ్రీకాంత్ ను వల పన్ని పట్టుకుని అరెస్టు చేసినట్లు ఏసీబీ సీఐ సాంబయ్య తెలిపారు. ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగులు పనుల నిమిత్తం లంచం అడిగితే టోల్ ఫ్రీ నెంబర్ 1064 కు ఫోన్ చేయాలని ఆయన తెలిపారు. ఈ దాడుల్లో ఎస్ఐ లు శ్యాంసుందర్, ఎల్. రాజు, సిబ్బంది పాల్గొన్నారు. కాగా డిఎం శ్రీకాంత్ ఏసిబి కి పట్టుపడ్డ సమాచారం రావడంతో కరీంనగర్ డిప్యూటీ ఆర్ఎం భూపతిరెడ్డి హుజురాబాద్ డిపోకు వచ్చి రికార్డులను పరిశీలించారు.

**డబ్బుల కోసం డిఎం వేధించాడు.....**

ఒక్కరోజు డ్యూటీ కి చెప్పి గైరాజరైన కూడా సతాయిస్తూ సస్పెండ్ చేస్తామని చెప్పి డబ్బులు ఇస్తేనే సరి లేకుంటే ఉద్యోగం పోతుందని వేధించడంతో ఏసీబీని ఆశ్రయించానని డ్రైవర్ రవీందర్ తెలిపారు.

# సీతమ్మ చెంతకు సిరిసిల్ల చీర

*(మొదటి పేజీ తరువాయి)*

తీర్చిదిద్దాడు. వెల్ది హరిప్రసాద్ ఆరు రోజులపాటు చేనేత మొగ్గంపై శ్రమించి చీరను వేశాడు. ఈ చీర బరువు 800 గ్రాములు ఉండగా ఇందులో రెండు గ్రాముల బంగారం, 150 గ్రాముల వెండి, పట్టు దారాలతో నేశాడు. చీర కొంగులు సీతారాముల కళ్యాణం బొమ్మను నేయడం ఈ చీర విశేషం. ఈ చీరను దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖకు చూపించి సీతారాముల కళ్యాణానికి అందిస్తానని హరిప్రసాద్ తెలిపారు. గత సంవత్సరం పట్టు పీతాంబరం చీరను నేసి సిరిసిల్ల తరఫున భద్రాద్రి దేవస్థానానికి పంపించినట్లు వారు తెలిపారు. ఇంతటి ప్రతిభ కలిగిన వెల్ది హరిప్రసాద్ ను పలువురు అభినందిస్తున్నారు.

# ధర్మ రక్షణ పోరాటాన్ని కొనసాగించండి

*(మొదటి పేజీ తరువాయి)*



దర్శించుకున్నారు. శృంగేరి పూర్వపీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ భారతీ తీర్థ మహాస్వామిజీ 74వ వర్ధంతి సందర్భంగా శృంగేరి విచ్చేసిన బండి సంజయ్ ప్రస్తుత పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతి స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ ను ఆశీర్వదించిన శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతి స్వామి వారు ధర్మ రక్షణ కోసం సంజయ్ చేస్తున్న పోరాటాలను అభినందించారు. "ధర్మాన్ని వీడొద్దు.. ధర్మరక్షణను కొనసాగించండి. ధర్మ పరిరక్షణ, గోసంరక్షణ కోసం సమాజాన్ని సంఘటితం చేయడంలో ముందుండి పోరాడండి"అంటూ ఆశీర్వదించారు. బండి సంజయ్ తోపాటు బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ కూడా శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతి స్వామి ఆశీస్సులు తీసుకున్నారు.

# పత్తిపాక రిజర్వాయర్ నిర్మించి తీరుతాం...

*(మొదటి పేజీ తరువాయి)*

నియోజకవర్గస్థాయి కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో మంత్రి మాట్లాడారు పెద్దపెల్లి ఎంపీగా గడ్డం వంశీకృష్ణ గెలిపిస్తే అభివృద్ధి జరుగుతుందని అన్నారు కాంగ్రెస్ పార్టీ పెద్దలు ఆలోచించి అభ్యర్థిగా వంశీకృష్ణను నియమించారన్నారు రాబోయే తరానికి నిస్వార్థపు సేవ చేయడానికి ముందుకు వచ్చాడన్నారు అభివృద్ధి లక్ష్యంతో రాజకీయాల్లోకి వచ్చారని నిరుద్యోగ యువతకు దారి చూపడమే తన వ్యక్తిత్వమని తెలిపారు వంశీని భారీ మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలకు సూచించారు. కాంగ్రెస్ ఇచ్చిన మాట తప్పదని ఆరు గ్యారంటీల్లో 100 రోజుల పాలనలోనే ఐదు గ్యారంటీలు అమలు చేశామని అన్నారు. పండించిన పంటకు మద్దతు ధరతో పాటు తాలు పేరిట కటింగ్ లేకుండా చూసే బాధ్యత మాదే అని అన్నారు గత 15 ఏళ్ల పాలనలో రైతులు పండించిన పంటకు మద్దతు లేక కొనుగోలు కేంద్రాల్లో అధిక నష్టాలు చవిచూశారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం చేసిన రైతు చట్టాల వల్ల పంజాబ్ రైతులు పోరాటం చేస్తే అణిచివేసేందుకు ఉక్కు పాదం మోపిన రైతులు తగ్గకుండా చేసిన దీక్షలో 72 మంది రైతులు చనిపోయారని అన్నారు అప్పుడు చట్టాలను కేంద్ర ప్రభుత్వం వెనక్కి తీసుకుందని అన్నారు పెద్ద పెల్లి బైపాస్ పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు మాట్లాడుతూ పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి అయిన వంశీ గెలుపు కోసం నాయకులు కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని అలాగే రైతుల పంటల ఎండుతున్నాయని బి ఆర్ ఎస్ నేతలు కాంగ్రెస్ పార్టీ పై విమర్శలు చేయ డం సమాజం కాదని అలాగే వర్షాకాలం అయి పోయిన తర్వాత కాంగ్రెస్ అధికారం లోకి వచ్చి ంది. కొత్త బిచ్చగాళ్ల లాగా బి ఆర్ ఎస్ నేతలు ప్రవర్తి స్తున్నారు.రైతుల పంట ను చివరి గింజ వరకు ఎలాంటి తరగు లేకుండా కొం టాం. సహజ వనరులను అమ్ముకొని దోచుకున్నారు, అధికారం లో ఉన్నపుడు ఏం చేశారు, మానేరు వాగు నుండి ఇసుక ను గొంతులో ప్రాణం ఉండంగ అసరమైతే ఎమ్మెల్యే పదవులను వదులుకుంటాం తప్ప ఇసుకను తీయనివ్వం, ఇచ్చిన మాట కోసం కట్టుబడి ఉంటామని అన్నా రు . పత్తిపాక రిజర్వాయర్ కట్టి ఈ ప్రాంత చివ రి ఆయకట్టు వరకు శాశ్వత పరిష్కారం చేస్తా మన్నారు.

**బిఆర్ఎస్ పాలనలో కోట్లు దోచుకున్నారు...**

**- పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ**

బీఆర్ఎస్ పార్టీపై విమర్శలు గుప్పించారు పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ. బీఆర్ఎస్ పాలనలో కోట్లు దోచుకున్నారని ఆరోపించారు. కేసీఆర్ పాలనలో తెలంగాణలో నిరుద్యోగం పెరిగి ందని విమర్శించారు. చదువుకున్న యువకు లకు ఉద్యోగాలు ఇవ్వక వారితో ఆటలాడారని ఫైర్ అయ్యారు. పెద్దపల్లిలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ మీటింగ్ లో వంశీ కృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ కాకా చూపించిన బాటలో పేదలకు కోసం పని చేస్తానని, యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు. పెన్ష న్, రేషన్ వంటి స్కీమ్స్ తెచ్చింది కాకా అని గుర్తు చేశారు. పేదలకు రెండు వందల యూ నిట్ల వరకు ఫ్రీ కరెంట్ ఇస్తున్నామని చెప్పారు. కాకా కుటుంబానికి పెద్దపల్లితో ఎంతో అనుబంధం ఉందని, ఎంతో మంది పేద లకు ఇండ్ల స్థలాలు ఇచ్చారని గుర్తు చేశారు. తొలి దశ ఉద్యమంలో కాకాది కీలక పాత్ర ఉందని గడ్డం వంశీకృష్ణ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ధర్మపురి శాసన సభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ,మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ , మాజీ ఎమ్మెల్యే విప్ ఆరెపల్లి మోహన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# నాణ్యమైన ధాన్యాన్ని మద్దతు ధరపై కొనుగోలు....

**- అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్**

**- కోతలు లేకుండా రైస్ మిల్లుల వద్ద ధాన్యం దిగుబడి**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

నాణ్యమైన ధాన్యాన్ని పూర్తిస్థాయిలో మద్దతు ధరపై కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో యాసంగి 2023-24 ధాన్యం కొనుగోలు ప్రక్రియపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నాణ్యమైన ధాన్యాన్ని పూర్తి స్థాయిలో మద్దతు ధరపై రైతుల వద్ద నుంచి కొనుగోలు చేయాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో భారత ఆహార సంస్థ నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలను తూచ తప్పకుండా పాటించాలని అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. రైస్ మిల్లర్లు ఎటువంటి కోత లేకుండా ధాన్యం దిగుమతి చేసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా సహకార అధికారి శ్రీమాల, జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కే.రవీందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ స్కూల్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

*(మొదటి పేజీ తరువాయి)*

పొరపాట్లకు తావివ్వకుండా ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. సోమవారం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఓపెన్ స్కూల్ పరీక్షల నిర్వహణపై వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా చేపట్టాల్సిన ఏర్పాట్లపై దిశా నిర్దేశం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పరీక్ష కేంద్రాల్లోకి సెల్ఫోన్లను ఎట్టి పరిస్థితిల్లోనూ అనుమతించవద్దని పేర్కొన్నారు. పరీక్ష రాసే వారితోపాటు ఇన్విజిలేటర్లు సెల్ఫోన్లు తీసుకెళ్లకుండా చూడాలన్నారు. నిబంధనలను అందరూ పాటించాలని పేర్కొన్నారు. పోలీసులు పకడ్బందీగా తనిఖీలు నిర్వహించాలని సూచించారు. ఓపెన్ స్కూల్ ఎస్ఎస్ సీకి సంబంధించిన పరీక్ష కేంద్రాలు కరీంనగర్లో రెండు, హుజురాబాద్ లో ఒకటి ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ మూడు కేంద్రాల్లో 475 మంది పరీక్షలు రాయనున్నారని పేర్కొన్నారు. అదే విధంగా ఇంటర్ కు సంబంధించిన పరీక్ష కేంద్రాలు కరీంనగర్ లో మూడు, హుజురాబాద్ లో రెండు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఇందులో 881 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నారని చెప్పారు. పరీక్షలు సజావుగా జరిగేలా అధికారులు అన్ని ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, డీఆర్ఓ పవన్ కుమార్, జిల్లా విద్యాధికారి జనార్దన్ రావు, జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుజాత, డీఈసీ మెంబర్ అశోక్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఎస్సై లక్ష్మారెడ్డి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు చెట్లు దగ్ధం

**సూర్య కోనరావుపేట**

కోనరావుపేట మండలం కనగర్తిలో ప్రమాదవశాత్తు చెట్లు కాలిపోయాయి. గ్రామ శివారులోని దళితులకు ఇచ్చిన భూమి సమీపంలో మాదం పద్మాకర్ చేను దగ్గర ఉన్న చెట్లకు ప్రమాదవశాత్తు నిప్పంటుకుంది. ఈ ప్రమాదంలో ఉప్పుల రాజుకు చెందిన సుమారు 50 చింతచెట్లు కాలిపోయాయి. విషయం తెలుసుకున్న రైతులు ఫైర్ స్టేషన్ కు సమాచారం అందించగా ఫైర్ వాహనం వచ్చి మంటలార్పారు.



# రైతులకు రుణమాఫీ, బోనస్ ఇవ్వకుండా కాంగ్రెస్ ఓట్లు అడగరాదు

**- బిజెపి జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి**

**సూర్య, హుజురాబాద్**



ఎన్నికల్లో వాగ్దానం చేసిన విధంగా రైతులకు రెండు లక్షల రుణమాఫీ, 500 బోనస్ అందించిన తర్వాతే కాంగ్రెస్ పార్టీ ప్రజలను ఓట్లు అడగాలని బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. సోమవారం విజయ సంకల్ప అభియాన్ లో భాగంగా బిజెపి ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రజలందరూ బిజెపి మోదీ ప్రభుత్వం పై విశ్వాసం, నమ్మకంతో ఉన్నారని, అందుకే వరుసగా మూడోసారి కూడా కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని, అలాగే కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ భారీ మెజారిటీతో గెలవబోతున్నారని పలు సర్వే సంస్థలు వెల్లడించాయని అన్నారు. దేశ భవిష్యత్తు అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం బిజెపి ఆలోచన చేస్తుందని, ఆ దిశగానే మ్యానిఫెస్టో రూపొందించిందన్నారు. ముఖ్యంగా 100 రోజుల్లో ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని కాంగ్రెస్ ప్రగల్బాలు పలికి, నేడు తూతు మంత్రంగా గ్యారంటీలను అమలు చేస్తుందన్నారు. అందుకే ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజలకు విశ్వాసం లేదని, నమ్మి ఓటేస్తే మోసం చేశారనే భావన జనంలో ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ కి దమ్ముంటే రైతులకు 500 బోనస్, రెండు లక్షల రుణమాఫీ చేసి ఓట్లను అడగాలని అన్నారు. మహిళలకు రూ. 2500, పింఛన్లు రూ.4000, ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల సహాయం అందించే ధైర్యం లేదని, ప్రజలను మోసం చేసి ఓట్లు దండుకోవడానికి ఆరు గ్యారంటీ పథకాలను తీసుకువచ్చిందని అన్నారు. పథకాలను అమలు చేయకున్నా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే ప్రజలే నష్టపోయే ప్రమాదం ఉందని, గ్యారంటీలను ఎప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయదని అన్నారు. 100 రోజుల్లో ఆరు గ్యారంటీలను అమలు చేయని చేతగాని దద్దమ్మ కాంగ్రెస్ ప్రభుత్వం కావాలో లేక గ్యారెంటీగా అమలయ్యే మోదీ గ్యారెంటీ కావాలో ప్రజలంతా ఆలోచించాలన్నారు. బిఆర్ఎస్ పార్టీ పని అయిపోయిందని, ఆ పార్టీకి జరగబోయే ఎన్నికల్లో ఓటేస్తే ప్రయోజనం లేదనే భావన ప్రజల్లో ఉందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ మూడో స్థానానికి పరిమితం కానుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గంగిశెట్టి రాజు, రాష్ట్ర మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి జి. నిర్మలారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.





## అంబరాన్నంటిన శ్రీ చైతన్య డిగ్రీ, పీజీ కళాశాల వీడుకొలు సంబరాలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

స్థానిక మంకమ్మతోటలోని శ్రీ చైతన్య డిగ్రీ, పీజీ కళాశాల వీడుకొలు వేడుకలు గసోమవారం నాడు రేకుర్తిలోని శుభం గార్డెన్స్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు,నృత్యాలు ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా శాతవాహన విశ్వ విద్యాలయం ఉప కులపతి ప్రొఫెసర్ సంకశాల మల్లేష్ పాల్గొని విద్యార్థులకు ఉన్నత విద్యల పైన దిశా నిర్దేశం చేశార,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలకు చెందిన ఫుడ్ సైన్స్, న్యూట్రిషన్ విద్యార్థులు హైదరాబాద్ లోని ప్రముఖ హాస్పిటల్స్ లో ఇంటర్నషిప్ పూర్తి చేయడం, డిగ్రీ స్థాయిలో విద్యార్థులు బహుళ జాతి సంస్థల్లో ఉద్యోగాలు పొందడం గొప్ప విషయం అన్నారు. దీనికి కృషి చేస్తున్న అధ్యాపకులను, చైతన్య యాజమాన్యంను ఆయన ఎంతగానో కొనియాడారు. కళాశాల చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి వివిధ రంగాల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఉద్యోగ కల్పనే ధ్యేయంగా తమ సంస్థ పనిచేస్తుందని, ఈ విద్యా సంవత్సరంలో దాదాపు 100 మంది శ్రీ చైతన్య డిగ్రీ విద్యార్థులు బహుళ జాతి సంస్థలకు ఎంపికవడమే దీనికి నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ సి సి విద్యార్థుల నృత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ వేడుకలో డైరెక్టర్ కే నరేందర్ రెడ్డి,ప్రిన్సిపాల్స్ డా ఎల్ శ్రీనివాస్, డా స్వర్ణలత, వైస్ ప్రిన్సిపాల్ ఎస్ కృష్ణారెడ్డి,అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజల మనసులో చిరస్థాయిగా నిలిచిన ఏకైక పార్టీ బిజెపి

**- బిజెపి కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



దేశం కోసం, ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసం బిజెపి నిరంతరం ఆలోచన చేస్తుందని, అందుకే ప్రజల మనసులో చిరస్థాయిగా నేడు భారతీయ జనతా పార్టీ నిలిచిపోయిందని, జరగబోయే ఎన్నికల్లో ప్రజలంతా బిజెపి వైపు చూస్తున్నారని, దేశానికి మోడీ, కరీంనగర్ కు ఎంపీగా బండి యే ఉండాలని నిశ్చయించుకున్నారని బిజెపి కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు తెలిపారు. విజయ్ సంకల్ప అభయాన్ పేరుతో బిజెపి ఇంటింటికి వెళ్లేందుకు చేపట్టిన కార్యక్రమంలో భాగంగా సోమవారం కరీంనగర్ లోని పలు పోలింగ్ బూత్ ఏరియాలలో బోయిన్పల్లి ప్రవీణ్ రావు, బిజెపి శ్రేణులలో కలిసి విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి సంకల్ప పత్రం, స్టిక్కర్స్ అంటించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ రావు మాట్లాడుతూ పదేళ్ల బిజెపి పరిపాలనపై ప్రజలంతా నమ్మకం విశ్వాసంతో ఉన్నారని తెలిపారు. 60 ఏళ్లు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ ప్రజలకు న్యాయం చేయలేకపోయిందని, ఇప్పుడు న్యాయం చేస్తామని మళ్లీ మోసం చేసే ప్రయత్నం చేస్తుందన్నారు. కరీంనగర్ పార్లమెంటు పరిధిలో ప్రజలంతా బిజెపి అభ్యర్థి బండి సంజయ్ కుమార్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కృత నిశ్చయంతో ఉన్నారని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

## తెలంగాణ చేనేత ఐక్యవేదిక కరీంనగర్ జిల్లా యువజన విభాగం జిల్లా అధ్యక్షులుగా వాడ్నాల రాజు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



తెలంగాణ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర కమిటీ అధిష్ఠానం నిర్ణయం మేరకు జిల్లా కమిటీల నియామకం లో భాగంగా తెలంగాణ చేనేత ఐక్య వేదిక కరీంనగర్ జిల్లా యువజన విభాగంను ఏర్పాటు చేస్తూ సోమవారం స్థానిక తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కార్యాలయంలో పద్మశాలి యువజన విభాగం ప్రతినిధి వొడ్నాల రాజును తెలంగాణ చేనేత ఐక్యవేదిక కరీంనగర్ జిల్లా యువజన విభాగం జిల్లా అధ్యక్షులుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన తెలంగాణ చేనేత ఐక్యవేదిక కరీంనగర్ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు వొడ్నాల రాజు మాట్లాడుతూ తెలంగాణ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర కమిటీ సూచనల మేరకు కరీంనగర్ జిల్లాలో ఉన్న పద్మశాలి యువతీ, యువకులను చైతన్య పరిచే విధంగా పని చేస్తా అని, చేనేత వృత్తి పరిరక్షణకు నా వంతు కృషి చేస్తానని, చేనేత కార్మికుల సమస్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్ళే భాగంగా ముందు వుంటా అని అన్నారు. నాపై నమ్మకంతో నా నియమకానికి కృషి చేసిన తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు వీర మోహన్, ఏం ఎల్ సి రమణ, తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎలిగేటి శ్రీనివాస్, జడల చిరంజీవి, కుడిక్యాల భాస్కర్ కు ధన్యవాదాలు తెలిపారు.

## మోడల్ చెరువు కాల్వ కబ్జా పై ఫిర్యాదు

**- పరిశీలించిన అధికారులు**

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణ శివారులోని మోడల్ చెరువు నుండి గుండ్ల చెరువుకు వెళ్లే కాలువను కొంత మందికి అబ్జర్వ్ చేశారని ముది రాజ్ మహాసభ నాయకులు కొలిపాక సమ్మయ్య అధికారులకు ఫిర్యాదు చేయడంతో సోమవారం కాలువను ఇరిగేషన్ అధికారులు పరిశీలించారు. కాల్వ కబ్జాపై మున్సిపల్ అధికారులకు, నీటిపారుదల శాఖ అధికారులకు సమ్మయ్య ఫిర్యాదు చేయడంతో వారు సంఘటన స్థలానికి వచ్చి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన మోడల్ చెరువు కాలువను కొంతమంది వ్యక్తులు కబ్జా చేసి ఆక్రమించినప్పటికీ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నారని అన్నారు. ప్రజల ఆస్తులను కాపాడవలసిన అధికారులు ఎందుకు పట్టించుకోవడంలేదని ఆయన అన్నారు. ఇప్పటికైనా స్పందించి సంబంధిత అధికారులు కబ్జాలను నిరోధించాలని ఆయన కోరారు.

## మృతుని కుటుంబానికి చేయూత

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన మడ్డి శంకరయ్య అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. సోమవారం వారి కుటుంబానికి సీనియర్ యూత్ కాంగ్రెస్ పార్టీ తరుపున రూ. 3350 తో పాటు 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో శీలం సురేందర్ రెడ్డి, మందల అనిల్ కుమార్ రెడ్డి, సింగిరెడ్డి దేవేందర్ రెడ్డి, మడ్డి వర్షిత్, గిరవెన మహేందర్, రాచర్ల శివ(గ్యాస్) తాటికంటి తిరుపతి, మదుగురి నరసింహారెడ్డి, గంగాడి రాజారెడ్డి, మడ్డి కిషోర్, మడ్డి అశోక్ మడ్డి, సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయానికి విరాళాలు

**సూర్య, చొప్పదండి**



గుమ్లాపూర్ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి నూతన ఆలయం గుమ్లాపూర్ గౌడ సంఘం వారు నిర్మిస్తుం డగా గుమ్లాపూర్ గ్రామానికి చెందిన సామల శ్రీశైలం తండ్రి కొముర య్య రూ 10,116 రూపాయలు విరాళం ఇచ్చారు. అలాగే అప్పిడి భూపతి రెడ్డి వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం అప్పిడి అమ్మాయి,లక్ష్మారెడ్డి తో రూ 10, 116 విరాళంగా అందచేశారు. ఈ కార్యక్రమం లో గౌడ సంఘం అధ్యక్షులు అధ్యక్షులు రాజ గౌడ్, బొడిగే రాజేశం గౌడ్, బీసావేణి ఓదెలు గౌడ్, పికిలిక రామూర్తి గౌడ్,పెరుమాళ్ళ కానుకయ్య గౌడ్, బీసవేణి గంగయ్య గౌడ్, బోడిగే లక్ష్మరాజాం, బీసావేణి పరశురామ్ గౌడ్, బోడిగే వెంకటస్వామి గౌడ్, పెరుమాండ్ల లింగయ్య గౌడ్, పెరుమాండ్ల గోపాల్ గౌడ్, బీసావేణి రాజశేఖర్ గౌడ్, బోడిగే కానుకయ్య గౌడ్, పెరుమాండ్ల మహేష్ గౌడ్, పాల్గొన్నారు

## ఈ నెల 19 నుండి 6వ సెమిస్టర్ పరీక్షలు

**సూర్య, హుజురాబాద్ రూరల్**

ఈనెల 19 నుండి డిగ్రీ తృతీయ సంవత్సరం విద్యార్థులకు ఆరవ సెమిస్టర్ పరీక్షలు జరగనున్నట్లు వివిఎస్ఆర్ కళాశాల ప్రిన్సిపల్ హనుమ కుమార్ తెలిపారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు తమకు కేటాయించిన పరీక్ష కేంద్రాలకు ఉదయము 8 గంటలకు చేరుకోని అటెండెన్స్ రిపోర్టు ఇవ్వాలని సూచించారు.

## బీజేపి గడపగడపకు కరపత్రాలతో ప్రచారం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ 18వ డివిజన్ 37వ బూత్ రేకుర్తిలో సోమవారం నాడు 37వ బూత్ అధ్యక్షులు కోఆర్డినేటర్లు బిఎల్ఎ టులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ కి భారీ మెజారిటీ రావడానికి గడపగడపకు కరపత్రాలు పంపిణీ చేశారు. 37వ బూతులో ఏ గల్లి లోకి పోయిన మంచి స్పందన ప్రజల్లో మోడీ ప్రభుత్వం రావాలని బండి సంజయ్ కుమార్ భారీ మెజారిటీ తో గెలిపిస్తామని ఎక్కడ చూసినా అదే వాదన వినపడుతుందని భూత్ అధ్యక్షులు నాంపల్లి శంకర్ అన్నారు. ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి జాడి బాల్ రెడ్డి మాట్లాడుతూ బిజెపి ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ ను పువ్వు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని గడపగడప కార్యక్రమంలో వారు చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించి చెప్పారు. ఈ యొక్క కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు నాంపల్లి శంకర్ ,కోఆర్డినేటర్ దుర్గం మోహన్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణ శివారులోని వరంగల్ - కరీంనగర్ ప్రధాన రహదారిపై సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు అయ్యాయి. వివరాల్లోకెళ్తే. కరీంనగర్ నుండి హుజురాబాద్ కు వస్తున్న ఆర్టీసీ బస్సు హుజురాబాద్ నుండి సింగాపూర్ వెళ్తున్న మోటార్ సైకిల్ హుజురాబాద్ తుమ్మనపల్లి మధ్యలో ఢీకొన్న సంఘటనలో మోటార్ సైకిల్ పై వెళ్తున్న కొంకటి సాయి కృష్ణ, మేఘనలకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే వారిని 108 లో హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొని చికిత్స నిర్వహించారు. కాగా పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## బ్యాంక్ ఆఫ్ బరోడా బ్రాంచి లో సంబరాలు

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలం కనగర్తిలోని బ్యాంక్ ఆఫ్ బరోడా బ్రాంచిలో సోమవారం సంబరాలు జరుపుకున్నారు. అన్ని బ్రాంచిలో కలిపి రూ. 24 లక్షల కోట్ల బిజినెస్ పూర్తయిన సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేనేజర్ విష్ణుకుమార్ మాట్లాడుతూ.. బ్యాంక్ ఆఫ్ బరోడాలో అన్ని బ్రాంచిలో కలిపి రూ 24 లక్షల కోట్ల వ్యాపారం జరిగినందున సంబరాలు జరిపామన్నారు. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ వైస్ చైర్మన్ అనుపాటి భూంరెడ్డి, మాజీ సర్పంచ్ అనుపాటి బాపురెడ్డి, ఖాతాదారులు, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

## రెండు లక్షల ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలి

**సూర్య జగిత్యాల**

అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం ప్రకారం 2 లక్షల ఉద్యోగాల భర్తీకి వెంటనే చర్యలు తీసుకోవాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. జగిత్యాలలో సోమవారం ఆయన మాట్లాడుతూ గ్రూప్ 1,2,3,4 పోస్టులు పెంచాలని, 25 వేల టీచర్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఒకే దఫా రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేయడానికి ఆదేశాలు ఇవ్వడం గొప్ప విషయం అన్నారు. పోస్టుల భర్తీలో ఆప్షన్ పద్ధతి, వెయిటింగ్ లిస్ట్, ఒకేసారి అన్ని ఫలితాలు ప్రకటించడం చేస్తే బ్యా?క్?లాగ్ పోస్టులకు అవకాశం ఉండదన్నారు. అలాగే గ్రూప్-1 సర్వీస్ కింద 503 పోస్టులు ప్రకటించారు. కానీ డైరెక్ట్ రిక్రూట్మెంట్ కోటా పోస్టులు కరెక్ట్ గా లెక్కిస్తే 1600 గ్రూప్-2 సర్వీస్ కింద 783 పోస్టులు భర్తీ చేస్తున్నట్లు



ప్రకటించారు. వీటిని కూడా కరెక్ట్ గా లెక్కిస్తే 2200 కు, గ్రూప్-3 పోస్టులు 1383 వాస్తవంగా 3 వేలకు పైగా ఉన్నవి, గ్రూప్-4 సర్వీస్ కోటా కింద 8500 పోస్టులు ప్రకటించారు. ఇవి 25 వేలకు పైగా ఉంటాయి. టీచర్ పోస్టులు 11 వేలు ప్రకటించారు. పీఆర్?సీ రిపోర్ట్ ప్రకారం 25 టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, గురుకుల పాఠశాల పోస్టులు, ఆదర్శ పాఠశాల పోస్టులు వేరువేరుగా జరపడంతో మెరిట్ అభ్యర్థులు ఈ మూడు నాలుగు రకాల యాజమాన్యాల పాఠశాలలో మెరిట్ ఉన్న ఒకే అభ్యర్థి సెలెక్ట్ అవుతారు. ఒకే యాజమాన్యం పాఠశాలలో జాయిన్ అవుతారు. సెలెక్ట్ అయిన మిగతా మూడు వృధా అవుతాయి. అందుకే ఆప్షన్ పద్ధతి పెట్టడం, వెయిటింగ్ లిస్ట్ పెట్టడం, అన్ని పలితాలు ఒకేసారి ప్రకటించడం లాంటి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించారు. కొత్తతరాన్ని, యువతరాన్ని డైరెక్ట్ రిక్రూట్?మెంట్ ద్వారా ప్రభుత్వ యంత్రాంగంలోకి తీసుకువస్తే సమర్థవంతమైన, అవినీతికి తావులేని పాలన లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బి.సి సంక్షేమ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి అలిశెట్టి ఈశ్వరయ్య, యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కొక్కు గంగాధర్, బి.సి సంక్షేమ సంఘం జగిత్యాల నియోజకవర్గం అధ్యక్షులు తిరుపురం రాంచందర్, రాష్ట్ర యూత్ కో ఆర్డినేటర్ హృషికేష్ బి.సి నాయకులు తిరుపురం శ్రవణ్ కుమార్, బి.సి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపుల దినోత్సవంగా శ్రీరామనవమి

**సూర్య జగిత్యాల**

శ్రీరామ నవమి పండుగను మున్నూరు కాపుల దినోత్సవంగా జరుపుకోవాలని తెలంగాణ మున్నూరు కాపు సంఘం సెక్రెటరీ జనరల్ హరి అశోక్ కుమార్, మున్నూరు కాపు యువజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆరే దశరథం లు పిలుపునిచ్చారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని పటెండ్లవాడలో సోమవారం హరి నర్సయ్య పటేల్,పుప్పాల నారాయణ పటెండ్ల స్మారక భవన్ సమావేశ మందిరంలో వారు మున్నూరు కాపుల శుభ దినోత్సవం పౌరాణిక, చారిత్రక విశేషాలను సంఘాల ప్రతినిధులకు వివరించారు. తెలంగాణ రాష్ట్రంలోనే ఉన్న మున్నూరు కాపు సామాజిక వర్గం త్రేతాయుగం,ద్వాపర యుగాల నుంచి తమ కుల మూల పురుషుడు జనక మహారాజు కూతురు అయిన సీతాదేవి కళ్యాణము రోజును మున్నూరు కాపుల దినోత్సవంగా జరుపుకున్నారనే విషయంలో పౌరాణిక, చారిత్రక ఆధారాలున్నాయని పేర్కొన్నారు. సంఘము తరపున మున్నూరు



కాపులను బీసీ ఏ గ్రూప్లో చేర్చాలని బి సి.కమిషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన రావుకు తగు కారణాలతో వినతిపత్రం సమర్పించామన్నారు. మున్నూరు కాపులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కృషి చేసిన ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్లకు వారు కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం భద్రాచలం లో జరిగే సీతారాముల కళ్యాణముకు తమ రాష్ట్ర సంఘము తరపున స్వామి వారికి ముత్యాల తలం బ్రాలను, పట్టు వస్త్రాలను సమర్పి స్తామన్నారు.జై శ్రీరాం అంటూ శ్రీరామ నామ స్మరణ చేశారు. కార్యక్రమంలో మున్నూరు కాపు యువజన సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్య దర్శి ఆరే మహేందర్, మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు పుప్పాల గంగాధర్,యువజన సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు బండారి విజయ్,ప్రధాన కార్యదర్శి క్యాస రఘునందన్ రెడ్డి,లీగల్ సెల్ అధ్యక్షుడు పుప్పాల సత్యనారా యణ, యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుప్పాల నర్సింగ రావు, జిల్లా మహిళా సంఘం అధ్యక్షురాలు పుప్పాల విజయ, ప్రధాన కార్యదర్శి గంగం జలజ, జిల్లా నాయకులు తాడెపు రమణ పుప్పాల కిషోర్ కుమార్, రాపల్లి గంగన్న, లైసెట్టి వెంకటి, కొండెం గారి శ్రీదర్, పి.సి.హన్మంత్ రెడ్డి, వొజ్జలబుచ్చిరెడ్డి, సొడాల కమలాకర్ , భూతం ఆనంద్, వొద్నల జగన్, నెల్ల రాజేశ్వర్ రెడ్డి, చిందం మనోహర్ పటేల్, మారిశెట్టి ఆశోక్, దిండిగాల విట్టల్, వివిధ మండలాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా అధికారి

**సూర్య,రాయికల్1**

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అల్లిపూర్ పరిధిలోని అయోధ్య గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా సహకార అధికారి సత్యనారాయణ సోమ వారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా తప్ప,తాలు లేకుండా శుభ్రపరచిన ధాన్యాన్ని కేంద్రాలకు తీసుకొచ్చి,మద్దతు ధర పొందాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సంఘ ముఖ్య కార్యనిర్వాహణాధికారి ఉపేందర్,సిబ్బంది సురేష్, గంగాధర్,గ్రామ రైతులు పాల్గొన్నారు.



## ప్రశాంత వాతావరణం లో ఎన్నికల నిర్వహణకు సహకరించాలి

**- జిల్లా అడిషనల్ ఎస్పీ భీమ్ రావ్**

**సూర్య,రాయికల్**



ప్రశాంత వాతావరణం లో ఎన్నికల నిర్వహణ సహకరించాలని జిల్లా అడిషనల్ ఎస్పీ భీమ్ రావ్ అన్నారు. జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు రాయికల్ పట్టణం లో జిల్లా పోలీస్,కేంద్ర బలగాలతో కలసి ఫ్లాగ్ మార్చ్ ని అడిషనల్(ఏఆర్) ఎస్పీ భీమ్ రావు జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ భీమ్ రావ్ మాట్లాడుతూ త్వరలో జరగనున్న లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా,ప్రశాంత వాతావరణం లో ఎన్నికల నిర్వహణకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగిందని అన్నారు. ఎలక్షన్ కమిషన్ సూచించిన గైడ్లైన్స్ ప్రకారం పోలీస్ అధికారులు మరియు సిబ్బంది ఎన్నికల విధులను నిష్పక్షపాతంగా నిర్వహిస్తార నీ ఆయన అన్నారు.ఓటు హక్కును వినియోగించుకునేందుకు ప్రజలకు భరోసా కల్పించడంలో భాగంగానే ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు.ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎవరైనా చట్ట విరుద్ధంగా ప్రవర్తించినా,గొడవలు సృష్టించాలని చూసిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు.అక్రమ మద్యం,నగదు రవాణాకు సంబంధించి ఎవరికైనా సమాచారం తెలిస్తే వెంటనే పోలీసు వారికి తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా రాయికల్ పట్టణంలోని మున్సిపల్ కౌన్సిలర్ తురగా శ్రీధర్ రెడ్డి, కాంగ్రెస్ మరియు యువజన సంఘాల నాయకులు కేంద్ర బలగాలకు ఘన స్వాగతం పలికారు.ఈ ఫ్లాగ్ మార్చ్ లో డిఎస్పీ రఘు చందర్, సిఆర్ఎఫ్ అధికారులు, సీ.ఐ ఆరీఫ్ అలీ ఖాన్,మరియు ఎస్.ఐ అజయ్ పోలీస్ సిబ్బంది, కేంద్ర బలగాలు సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు అసెస్మెంట్ కార్డుల పంపిణి

**సూర్య గొల్లపల్లి.**



గొల్లపల్లి మండలం రాఘవ పట్నం గ్రామంలో గ్రాడ్యుయేషన్ డే ప్రోగ్రాం సోమ వారం నిర్వహించడం జరిగింది. ఈ ప్రోగ్రాం లో భాగంగా అంగన్వాడీ స్కూల్ పిల్లలకు అసెస్మె ంట్ కార్డ్స్ పంపిణి చేయడం జరిగింది. వాటి ప్రాముఖ్యత ను అంగన్వాడీ సెంటరికి పిల్లలను పంపించాలని తల్లిదండ్రులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు వి. రామాదేవి యస్. రామాదేవి ఏ. స్వప్న పి. జలజ పిల్లతల్లులు పాల్గొన్నారు

## బి అర్ ఎస్ పార్టీ సన్నాహక సమావేశం

**సూర్య జగిత్యాల**



సారంగాపూర్ మండల కేంద్రంలోని విలేజ్ కమ్యూనిటీ హాల్లో జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. బి అర్ ఎస్ ఎంపి అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్, రాజ్య సభ సభ్యులు సురేష్ రెడ్డి,ఎన్నికల ఇంచార్జి, మాజీ మార్క్ ఫెడ్ ఛైర్మెన్ లోక బాపు రెడ్డి హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటీసీ మనోహర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు రాజేందర్ రెడ్డి,ఎంపీటీసీ ఫోరం సుధాకర్ రావు,వైస్ ఎంపీపీ సురేందర్, సీనియర్ నాయకులు రవీందర్ రావు, మల్లేశం, పాక్స్ వైస్ చైర్మన్ బాపి రాజు,ఎంపీటీసీ లు,మాజీ సర్పంచ్ లు, నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ కు బిగ్ షాక్

**- బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన కొడిమ్యాల మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు**



**సూర్య కొడిమ్యాల**

కొడిమ్యాల మండల బీఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యక ర్తలు సోమవారం రోజు బీఆర్ ఎస్ పార్టీకి రాజీనామ చేశా రు. ఈ సంధర్భంగా కరీంనగర్ జిల్లా గంగాధర మండలం మధురనగర్ లో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను మర్యాదపూర్వకంగా కలిశారు. త్వరలో కాంగ్రెస్ పార్టీలో చేరడానికి సిద్ధమవుతున్న 100 మంది బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఎన్నికల ఎన్నికల వేళ జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలో బిఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్ తగిలింది కొడిమ్యాల మండలం బిఆర్ఎస్ పార్టీ కి చెందిన పూడూరు సింగిల్ విండో చైర్మన్ బండ రవీందర్ రెడ్డి, ఎంపీటీ సీల ఫోరం మండల అధ్యక్షులు ఊట్కూరి మల్లారెడ్డి, పలువురు ఎంపీటీ సీలు, తాజా మాజీ సర్పంచులు, వార్డు సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీలో కార్యకర్తలకు విలువ లేదని, పార్టీ కోసం పనిచేసిన వారిని నిర్లక్ష్యం చేసి, ప్యారాషూట్ నాయకులకే ప్రాధాన్యత ఇచ్చారని నాయకులు పేర్కొన్నారు. బిఆర్ఎస్ పార్టీ విధానాలు నచ్చకనే పార్టీకి రాజీనామా చేసినట్లు వారు తెలిపారు త్వరలో తమ రాజకీయ భవిష్యత్ ను ప్రకటిస్తామని నాయకులు కార్యకర్తలు, తెలిపారు. బిఆర్ఎస్ కు రాజీనామా చేసిన నాయకులు గంగాధరలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను కలవడం ప్రాధాన్యతను సంతరించుకుంది. జరుగుతున్న రాజకీయ పరుణమనలను గమనిస్తే బీఆర్ఎస్ పార్టీ కి రాజీనామ చేసిన వారు కాంగ్రెస్ పార్టీ లోకి వెళ్ళే అవకాశాలు కనపడుతున్నాయి.

## ఎవరు లేని ఇంట్లో చొరబడ్డ దొంగలు

**- దొంగలను పోలీసులకు అప్పగించిన గ్రామస్తులు**

**సూర్య - కథలాపూర్**

మండలంలోని తక్కల్లపల్లి గ్రామంలో మధ్యాహ్నం ఎవరు లేని ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు చొరబడి దొంగతనానికి పాల్పడినట్లు గ్రామస్తులు తెలిపారు. ఇంటి యజమాని నక్క లక్ష్మి ఇంటికి తాళం వేసి వేరే గ్రామనికి వెళ్లారు.అది గమనించిన దొంగలు ఇంట్లోకి చొరబడి దొంగతనానికి ప్రయత్నించగా గమనించిన యువకులు గమనించి పలువురి సహాయంతో పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో పోలీసులు వచ్చి వారిని పోలీసు స్టేషన్ కు తరలించారు.





## ఉపాధి హామీ పనిలో సీనియర్ మేట్స్ అందరికీ ఉపాధి కల్పించాలి

**- సిఐటీయూ జిల్లా నాయకులు సీపెల్లి రవీందర్**

**సూర్య-పెద్దపల్లి టౌన్**



సీఐటీయూ ఆధ్వర్యంలో ఉపాధి హామీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం అందజేశారు.. ఈ సందర్భంగా సి ఐటియూ జిల్లా నాయకులు సీపెల్లి రవీందర్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం లో జరుగుతున్న అక్రమాలపై చర్యలు తీసుకోవాలని ప్రస్తుతం ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్స్ కొందరు బినామీ పేర్లతో ఉపాధి హామీ పనిని కొనసాగించడం జరుగుతుందని అన్ని అర్హతలు ఉన్న సీనియర్ మేటుని కాదని వారికి సంబంధించిన దగ్గర వ్యక్తులను పనిలోకి తీసుకొని ఫోటో క్యాప్చర్ చేయించడం , వివిధ పనులకు వాడుకోవడం జరుగుతుందని అన్నారు. అర్హత ఉన్న ప్రతి కూలీకి పని కల్పించకుండా తక్కువ మందితో ఉపాధి హామీ పనిని కొనసాగిస్తున్న అధికారులు చాలామంది ఉన్నారు. దీనిపై వెంటనే ప్రభుత్వం తగు చర్యలు తీసుకొని సీనియర్ మేట్ అందర్నీ విధుల్లోకి తీసుకొని ఉపాధి కల్పించి భద్రత ఇవ్వగలరు ప్రభుత్వం ఇచ్చిన కొలతల ప్రకారం పని నిర్వర్తించకపోవడం పని వద్ద అధికారులు లేకుండా కేవలం ఫోటో క్యాప్చర్ తీయడానికి మాత్రమే రావడం వలన సామాన్య కూలీలు పే స్కేల్ ప్రకారం కాకుండా కనీసం 200 రూపాయల కూలి కంటే తక్కువ కూలి పొందుతున్న నిరు పేదలు చాలామంది ఉన్నారని అన్నారు. ఇది అధికారుల నిర్లక్ష్యం గత ప్రభుత్వంలో ఫీల్డ్ అసిస్టెంట్ సమ్మె చేసిన దగ్గర నుంచి సుమారుగా రెండు సంవత్సరాల కాలం పాటు కరోనా సైతం లెక్క చేయకుండా జీత భత్యం లేకుండా రోజువారి కూలీతో ఉపాధి పనిని కొనసాగించి ఉపాధి హామీ పనిలో రాష్ట్రాన్ని రెండవ స్థానంలో ఉంచడం జరిగింది. ప్రస్తుతం ఫీల్డ్ అసిస్టెంట్లను తిరిగి వీధుల్లోకి తీసుకున్నాక ఉపాధి హామీ పనిలో మేట్స్ అందరూ ఉపాధి కోల్పోవడం జరిగిందని దీనిపై ప్రభుత్వం స్పందించి తగు చర్యలు తీసుకొని విద్యార్హతలు ఉండి నిరుద్యోగంలో ఉన్న మేట్స్ అందరికీ ఉపాధి హామీ పని ద్వారా ఉపాధి కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో మొగిలి, అనిల్, సంపత్ కుమార్, వినోద్ ,నారాయణ, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బతో వ్యవసాయ కూలి మృతి

**సూర్య ముత్తారం**



వడదెబ్బతో వ్యవసాయ కూలీ మృతి చెందడం జరిగింది. ముత్తారం మండలం ఓడేడు గ్రామానికీ చెందిన వ్యవసాయ కూలీ మొగిలి రవి 45 సంవత్సరాలు. మానేరు అవతల టేకుమట్ల మండలం కలికోట శివారులో గల పొలం వద్దకు మోటరు వేద్దామని ఉదయం ఐదు గంటలకు వెళ్లి మధ్యాహ్నం మూడు గంటల వరకు ఇంటికి రాకపోయేసరికి కుటుంబ సభ్యులు పొలం వద్దకు వెళ్లి వెతకగా మానేరు వాగులో కింద పడి ఉండటం గమనించి కొన ఊపిరితో ఉన్న రవిని చూసి ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మరణించడం జరిగినదని కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడికి భార్య రాజేశ్వరి, కూతురు, కొడుకు రాకేష్ ఉన్నారు.

## బ్యాంకులో ఆధార్ సర్వీస్ సెంటర్ ఎత్తివేత

**- ఇబ్బందుల్లో ప్రజలు**

**సూర్య, సెంటినరీ కాలనీ**






సెంటినరీ కాలనీ లోని ఎస్ బి ఐ బ్యాంకు లో ఏర్పాటు చేసిన ఆధార్ సెంటర్ ను ఎత్తివేశారు. ఈ ఆధార్ సెంటర్ ఎత్తివేతతో ప్రజలు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రజల సౌకర్యార్థం 17 సెప్టెంబర్ 2018 లో ఆధార్ సర్వీస్ సెంటర్ ను ఏర్పాటు చేశారు. సింగరేణి ఉద్యోగుల తో పాటు జేఎన్టీయూ కళాశాల, చుట్టుపక్కల అనేక గ్రామాలు ఉండటంతో వారి అందరి సౌకర్యార్థం ఆధార్ సెంటర్ ను ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో గత సంవత్సరం డిసెంబర్ మొదటి వారం నుంచి ఆధార్ సెంటర్ మూతపడింది. ఆధార్ సెంటర్ నిర్వాహకునికి సరిగ్గా జీతం ఇవ్వకపోవడం, పిఎఫ్ కోత విధించకపోవడంతో ఆధార్ ఏజెన్సీ తో నిర్వాహకునికి విభేదాలు ఏర్పడ్డాయి. దీంతో ఈ ఆధార్ సెంటర్ మూతపడింది. దీంతో ఆధార్ సర్వీస్ సెంటర్ మూత పడటంతో స్థానికంగా తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ విషయం పై బ్రాంచి మేనేజర్ కొక్కుల రవీందర్ ను వివరణ కోరగా ఆధార్ సర్వీస్ సెంటర్ మూతపడి ఇబ్బందులు ఏర్పడుతున్నాయని, తిరిగి తెరిపించాలని ఏజెన్సీ కి లేఖ వ్రాశామని అన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల కిరణ్

**సూర్య మంథని**



పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీలోకి పలు పార్టీల నాయకులు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. సోమవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని స్వరూప గార్డెన్ లో పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో మంథని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, మండల రైతు బంధు సమితి అధ్యక్షుడు, ఆకుల కిరణ్ తో పాటు మంథనికి చెందిన పలువురు రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సమక్షంలో కాంగ్రెస్ గూటికి చేరారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో మార్కెట్ కమిటీ మాజీడైరెక్టర్, టిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు పెండం రాజేష్, జంజర్ల రాజు,ఎం.రాజిరెడ్డి, చింతకింది సత్తయ్య, చింతనిప్పుల రవి, ఆకుల వేణు, విజయ్, అజయ్, ఆకుల సందీప్, గుంజపడుగు రాజు, తుర్తీ.విక్రమ్, కిషోర్, దుబ్బాక సాగర్, తుండ్ల రఘు, పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపిన ఇద్దరికీ జైలు శిక్ష

**సూర్య-గోదావరిఖని:**



రామగుండం ట్రాఫిక్ పోలీసులు ఇటీవల నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడ్డ 52 మందిని సోమవారం కోర్టులో హాజరుపర చగా ఇద్దరికీ మూడు రోజుల జైలు శిక్ష పడింది. ఈ మేరకు ఇక్కడి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడ్డ వారికి సీఐ పి.రాజేంద్రప్రసాద్ కౌన్సిలింగ్ నిర్వహించి, మద్యం సేవించి వాహనాలు నడపడం ద్వారా జరిగే అనర్థాలను వివరించారు. అనంతరం డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడ్డ వారిని గోదావరిఖని రెండవ అదనపు మేజిస్ట్రేట్ ఎదుట హాజరు పరచగా న్యాయమూర్తి ఆ 52 మందికి రూ.1,06,000 జరిమానా విధించడంతో పాటు గణేష్, ఓదెలు అనే వ్యక్తులకు మూడు రోజుల పాటు జైలు శిక్ష విధించారు. ఈ సందర్భంగా సిఐ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపడం ద్వారా జరిమానా కడితే సరిపోతుంది అని అనుకుంటే పొరపాటు పడిన వారవుతారని, కొన్ని సమయాల్లో న్యాయమూర్తి జైలు శిక్ష విధిస్తారనే వాస్తవ విషయాన్ని వాహనదారులు గమనించాలని, ఎట్టి పరిస్థితుల్లో మద్యం సేవించి వాహనాలు నడపకూడదని కోరారు.

## రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని మంథని ఆర్డీవో హనుమ నాయక్ అన్నారు. రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో వరి ధాన్య కొనుగోలు కేంద్రాన్ని ఆర్డీవో హనుమ నాయక్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో హనుమ నాయక్ మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని, తాగునీటి సమస్య లేకుండా చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచనలు చేశారు. ఆయన వెంట తహసీల్దార్ బోర్కర్ రాంచందర్ రావు, డిప్యూటీ తహశీల్దార్ రాకేష్, మరియు ఐకెపి సిబ్బంది పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు చిలువేరు స్వామి సోమవారం కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ లేబర్ ఆఫీసర్ శ్యాముల్ జాన్,మరియు అసిస్టెంట్ కమిషనర్ లేబర్ ఆఫీసర్ కోల ప్రసాద్ లను కోరారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా లోని వారి కార్యాలయంలో కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ లేబర్ ఆఫీసర్ శ్యాముల్ జాన్,మరియు అసిస్టెంట్ కమిషనర్ లేబర్ ఆఫీసర్ కోల ప్రసాద్ లను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. అనంతరం అధ్యక్షుడు స్వామి మాట్లాడుతూ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. అధికారులు సానుకూలంగా స్పందించి కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలను త్వరగా పరిష్కరిస్తామన్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ బైరి శంకర్, కోశాధికారి ఎస్కే.షరీఫ్ పాల్గొన్నారు.

## అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు.

**- అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీని పట్టుకున్న ఎస్సై.**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**





కాల్వ శ్రీరాంపూర్ మండలం మల్యాల గ్రామ సమీపంలో విశ్వసనీయ సమాచా రముతో సోమవారం అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న లారీని పట్టుకున్నట్టు కాల్వ శ్రీరాంపూర్ ఎస్సై ఓంకార్ యాదవ్ తెలిపారు. ఇసుక లారీ డ్రైవరు అంబాల రవిని అదుపులోకి తీసుకొని విచారించగా అతడు అక్రమ ఇసుక వ్యాపారం నిర్వహించేవాడని తేలిందని, అతడు జెరుపుల సంతోష్ లారీ ఓనర్ మరియు ముదావత్ నరేష్ డ్రైవర్ సహాయంతో గుంపుల గ్రామ సమీపంలోని మానేరు వద్దకు వెళ్లి అక్కడ శ్రీనివాస్ జెసిబి సహాయంతో ఇసుకనులోడు చేసి లోడింగ్ పూర్తయిన తర్వాత తరలిస్తున్నట్లు ఎస్సై వివరించారు. అక్రమంగా తరలిస్తున్న లారీతో పాటు డ్రైవర్ ను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. సందర్భంగా ఎస్సై ఓంకార్ యాదవ్ మాట్లాడుతూ ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలించిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని, వాహనాలపై కేసులు నమోదు చేసి సీజ్ చేస్తామని హెచ్చరించారు.

## కాంగ్రెస్ లో చేరిక

**సూర్య-పెద్దపల్లి టౌన్**



పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు ఆధ్వర్యంలో పెద్దపల్లి జడ్పిటిసి బండారి రామ్మూర్తి, జూలపల్లి జెడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్, పెద్దపల్లి సింగిల్ విండో చైర్మన్ చైర్మన్ మాదిరెడ్డి నరసింహారెడ్డి, కాల్వ శ్రీరాంపూర్ చైర్మన్ చదువు రామ్ చంద్రారెడ్డి తదితరులకు, కండువాలు కప్పి రాష్ట్ర ఐ టి పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## 25 మందిని ఉచిత కంటి శుక్లం శస్త్ర చికిత్సల కోసం లయన్స్ కంటి ఆసుపత్రి రేకుర్తి కరీంనగర్‌కు తరలింపు

**సూర్య-పెద్దపల్లి టౌన్**



పెద్దపల్లి జిల్లా కేంద్రంనుండి లయన్స్ క్లబ్ విజన్ కేర్ వ్యవస్థాపక అధ్యక్షులు మరియు లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ 320G విజన్ కేర్ ఆక్టివిటీస్ డిస్ట్రిక్ట్ కమిటీ ఛైర్మన్ లయన్ పూదరి దత్తాగౌడ్ ఆధ్వర్యంలో 25 మందిని ఉచిత కంటి శుక్లం శస్త్ర చికిత్సల కోసం లయన్స్ రేకుర్తి కంటి ఆసుపత్రి కరీంనగర్ కు సోమవారం రోజున తరలించారు.వీరికి ఉచిత రవాణా భోజన వసతులు కల్పించారు.ఉచిత కంటి శస్త్ర చికిత్సలకు సహకరిస్తున్న లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ 320G ఛార్టర్డ్ గవర్నర్ మరియు రేకుర్తి కంటి ఆసుపత్రి వైస్ ఛైర్మన్ లయన్ చిదుర సురేష్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లయన్ అబ్దుల్ వాసే లయన్ బుద్దార్తి సతీష్ కుమార్, శంషీర్ పాల్గొన్నారు.

# ట్రాక్టర్ దొంగలు పట్టివేత

**సూర్య మల్యాల**

ఈనెల 7న రాజారం గ్రామంలో టాక్టర్ ను దొంగలించిన దొంగలనుఅరెస్టు చేసి మల్యాల పోలీస్ స్టేషన్లో సోమవారం డిఎస్పి రఘు చందర్ విలేకర్ల సమావేశంలో వివరాలను వెల్లడించారు మల్యాల మండలం రాజారం గ్రామానికి చెందిన గడ్డం చంద్రశేఖర్ రెడ్డి 39 ఈనెల 8 న ట్రాక్టర్ ను గుర్తుతెలియని వ్యక్తులు దొంగలించారని మల్యాల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు నిందితులు 1 సింగారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి అల్లంపల్లి గ్రామం కడెం మండలం నిర్మల జిల్లా2 గొర్రె మధుకర్ శ్యామ్ నగర్ గ్రామం ఉట్నూర్ మండలం అదిలాబాద్ జిల్లా 3పెంబి రాజు రాకేష్ గూడెం అల్లంపల్లి కడెం మండలం నిర్మల్ జిల్లా A2 A1 కు సంత బావ బా బావ బామ్మర్ది అయితే వారికి వ్యవసాయం ద్వారా కూలి పని చేయడం వలన వచ్చే ఆదాయం తక్కువగా ఉంనందున వారు



ఎలాగైనా ఎక్కువ డబ్బులు సంపాదించాలని దానికోసం ఏదైనా దొంగతనాలు చేయాలని నిర్ణయించుకున్నారు గతంలో a1a3ట్రాక్టర్ ను దొంగతనం చేయగా గుడి హత్నూర్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయ్యాయి అయినప్పటికీ మారకుండా డబ్బుల కోసం ఏదైనా దొంగతనం చేయాలని నిర్ణయించుకొనినలుగురు కలిసి జగిత్యాల ఏరియా లో దొంగతనం చేద్దామని నిర్ణయించుకొని a1a3 హీరో హెచ్ఎఫ్ డీలక్స్ B no TS 18 e 4934 బైక్ పైజగిత్యాలకు వచ్చారు అక్కడ నుండి రాజారం గ్రామానికి బస్సులో వచ్చి వారిద్దరూ కలిసి రక్కి చేస్తుండగా రాజారం గ్రామం లో ఒక ఇంటి పక్కన రెండు ట్రాక్టర్ లునిలిపి ఉండగా అందులో ఒక టాక్టర్ దొంగతనం చేయాలని నిర్ణయించుకొని అర్ధరాత్రి వరకు వేసి అర్ధరాత్రి సమయంలో టాక్టర్ ని దొంగతనం చేసి ఆ ట్రాక్టర్ ను కొండగట్టు దాటిన తర్వాత గల గుట్టల వైపు చెట్లపొదల్లో తీసుక వెళ్లి టాక్టర్ఎవరు గుర్తించకుండా కలర్ తో టాక్టర్ కు పెయింటింగ్ వేసినెల 15న ఇద్దరు నిందితులు ట్రాక్టర్ వారి గ్రామానికి తీసుకొని వెళ్తుండగా కొండగట్టు వద్ద పోలీసులుతనిఖీలు చేస్తుం డగా పోలీసులను చూసి వారుపారిపోయే ప్రయత్నం చేయగా పోలీసులు వారిని పట్టుకు న్నారు వారి వద్ద నుంచి ట్రాక్టర్ ట్రాలీ మూడు సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకుని నిందితులనుఅరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్టు డిఎస్పి రఘు చందర్ తెలిపారు ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు డిఎస్పి పర్యవేక్షణలో సీఐ నీలం రవి ఆధ్వర్యంలో ఎస్ఐలు అబ్దుల్ రహీం కే కుమారస్వామి వారం రోజుల్లో కేసును చేదించటం జిల్లా ఎస్పి , డిఎస్పి అభినందించారు.

## వైభవంగా బొడ్రాయి ప్రతిష్ఠ, శ్రీ శివాలయ ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన

**సూర్య, వీణవంక**



వీణవంక మండలంలోని కనపర్తి గ్రామంలో మహాకళ వంశస్థులచే నిర్మించబడి శ్రీ శివాలయం శిథిలావస్థకు చేరుకోవడం వలన గ్రామస్థుల విరాళాలతో సుమారుగా 18 లక్షలు సేకరించి పునరుద్ధరణ చేసి గత మూడు రోజుల నుండి అంగరంగ వైభవంగా క్రతువు నిర్వహిస్తూ గణేశ పూజ, హెూమధులు, యాగశాల ప్రవేశం, కుంకుమ పూజలు, ధ్వజస్తంభ ప్రతిష్టాపనలు నిర్వహించారు. ప్రముఖ వేద పండితుడు గూడ జగదీశ్వరతో అతని బృందం నిర్వహించిన వేద మంత్రోచ్చారణలతో వాయిద్యాలు, డప్పుచప్పుళ్ల మధ్య వందలాది గ్రామస్థుల సమక్షంలో బొడ్రాయి, ధ్వజ స్తంభ ప్రతిష్టాపన చేసి శిలాఫలకాన్ని శ్రీ మహా కళ సాంబశివరెడ్డి, సుగుణాకర్ రెడ్డి, మహేందర్ రెడ్డిల ద్వారా ఆవిష్కరించారు. ధ్వజస్తంభ ప్రతిష్ఠ, బొడ్రాయి వైభవంగా జరిగింది. ఈ ఉత్సవాల్లో మహాకాళ రాజిరెడ్డి, దామోదర్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, జైపాల్ రెడ్డి, రామ్ రెడ్డి, సదాశివరెడ్డి, వీరసేనారెడ్డి, డా. ఇంద్రసేనారెడ్డి, రవీందర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, ముకుందా రెడ్డి, రాంగోపాల్ రెడ్డి, వెంకట్ రెడ్డి, కిషన్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, శ్యామ్ సుందర్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, గోపాల్ రెడ్డి, రజనీకర్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, మనస్విని, రమా దేవేందర్ రెడ్డి, మహాకళ వంశ బంధుమిత్రులు, శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు పాల్గొని దిగ్విజయం చేశారు. ప్రజా ప్రతినిధులకు, స్వచ్ఛంద కార్యకర్తలకు, ఆలయ కమిటీ సభ్యులందరికీ ఈ సందర్భంగా మహాకళ వంశస్థులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగపరుచుకోవాలి

**సూర్య, హుజురాబాద్ రూరల్**



ప్రసుత యాసంగిలో గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభ మయ్యాయని, రైతులు కోసిన వరి ధాన్యాన్ని సరైన తేమ శాతం వచ్చేలా ఆరబెట్టి కొనుగోలు కేంద్రంలో అమ్ముకొని మద్దతు ధర పొందాలని వ్యవసాయ విస్తరణ అధికారి పొద్దుటూరి సతీష్ అన్నారు. సోమవారం హుజురాబాద్ మండలంలో రంగాపూర్, ఇప్పల నర్సింగాపూర్, దమ్మక్కపేట లోని వరి కొనుగోలు కేంద్రాలను ఆయన సందర్శంచి వడ్ల నాణ్యత ప్రమాణాలను పరిశీలించారు. అనంతరం రైతులతో మాట్లాడుతూ కొంత మంది దళారులు రైతుల పొలం దగ్గరికే వెళ్లి తక్కువ ధరకు కొనుగొలు చేస్తారని, అలాంటి వారికి ధాన్యాలను అమ్ముకోని నష్టపోవద్దని అన్నారు. రైతులు ధాన్యాన్ని మంచిగా శుభ్రం చేసుకుని కొనుగోలు కేంద్రంలో మాత్రమే అమ్ముకొని మద్దతు ధర ఒక క్వింటాలుకు ఏ గ్రేడ్ రకముకి రూ. 2203, సాధారణ రకముకి రూ. 2183 లుగా పొందవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ సింగిల్ విండో సొసైటీ సిఈఓ గోస్కుల వివేకానంద, డిసిఎంఎస్ ఇంచార్జి ప్రదీప్ కుమార్ లు పాల్గొన్నారు.



## చాయ్ హౌజ్ టీ కేఫ్ ను ప్రారంభించిన ప్రభుత్వ విప్

**సూర్య రుద్రంగి**



మండల కేంద్రంలోని స్థానిక సాయి బాబా ఆలయ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన చాయ్ హౌస్ (టీ కేఫ్) ను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ యువతను అన్ని రంగాలలో రాణించాలన్నారు. స్వయం ఉపాధితో తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకునే విధంగా యువత ముందుకు సాగాలన్నారు. ఈ మధ్యకాలంలో యువత వ్యసనాలకు లోనై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని చెడు అలవాట్లకు దూరంగా ఉండి భవిష్యత్తుని తీర్చుదిద్దుకోవాలన్నారు. తమకు నచ్చిన నైపుణ్యాన్ని ఎంచుకొని అందులో రాణించాలన్నారు. రాబోయే తరానికి ఈ దేశ భవిష్యత్తుకు యువతే ముఖ్యమన్నారు. స్వయం ఉపాధితో ముందుకు సాగి తమ కలలు నెరవేర్చుకుంటూ తల్లిదండ్రులకు పేరు నిలబెట్టాలన్నారు. అనంతరం టీకేఫ్ యజమాని పులి రాకేష్ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శాలువాతో ఘనంగా సత్కరించారు.

## కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రాకుండా చూడండి

**-వామపక్ష పార్టీ నేతల పిలుపు**

**సూర్య-గోదావరిఖని:**



దేశంలో ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కేంద్రంలోని బిజెపి పార్టీ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రాకుండా చూడాల్సిన బాధ్యత వామపక్ష పార్టీలపై ఉందని సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, సిపిఎం జిల్లా కార్యదర్శి వై.యాకయ్య, సిపిఐ(ఎంఎల్) దాని అనుబంధ సంఘాల నాయకులు ఈదునూరి నరేశ్, తోకల రమేష్, కె.విశ్వనాథ్ అన్నారు. ఈ మేరకు సోమవారం పట్టణంలోని శ్రామిక భవన్ లో జరిగిన వామ పక్ష పార్టీల జిల్లా సదస్సు లో వారు పాల్గొని మాట్లాడారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి పార్టీని చిత్తు చిత్తుగా ఓడించి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కేంద్రం లో బిజేపి ప్రభుత్వం మూడో సారి అధికారంలోకి వస్తే దేశం సర్వనాశనం అవుతుందని హెచ్చరించారు. ఎన్నికల్లో దేశవ్యాప్తంగా బిజేపి కి నాలుగు వందల సీట్లు వస్తే రాజ్యాంగాన్ని మారుస్తామని బిజేపి ఎం.పి లు విర్రవీగుతున్నారని, రాజ్యాంగ పరిరక్షణ కోసం వామ పక్ష పార్టీలు ప్రజలను చైతన్యవంతులను చేయాలని పిలుపునిచ్చారు. లేని పక్షంలో పౌర హక్కులు కోల్పోయే ప్రమాదం ఉందని, దేశ ప్రజల బతుకులు అంధకారం లోకి నెట్టి వేసే పరిస్థితులు వస్తాయని ఆవేదన వ్యక్తం చేశారు. మోడీ హటావో దేశ్ కు బచావో అనే నినాదంతో ప్రజల్లోకి వెళ్లాలని వారు పిలుపునిచ్చారు. ఇంకా ఈ సదస్సులో వామ పక్ష పార్టీల నాయకులు కే.కనకరాజ్, గౌతం గోవర్ధన్, తాళ్ళపెల్లి మల్లయ్య, తొడుపునూరి రమేష్ కుమార్, చెంద్రశేఖర్, ఎర్రల రాజయ్య మహేశ్వరి, రామాచారి, చిలుక శంకర్, కళాకారులు బతుకుల రాజయ్య, అబిదెగ్నో తో పాటు వామ పక్ష పార్టీల కార్యకర్తలు దాదాపు 200 మంది పాల్గొన్నారు.

## దేశంలో మతతత్వ బిజెపిని ఓడించేందుకు కమ్యూనిస్టులుసిద్ధం కావాలి

**- సిపిఐ సిపిఎం జిల్లా కార్యదర్శి మర్రి వెంకట్ స్వామి, మిల్కూరి వాసుదేవ రెడ్డి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



దేశంలో మతతత్వ బిజెపిని ఓడించేందుకు కమ్యూనిస్టు కార్యకర్తలు సిపిఐ సిపిఎం జిల్లా కార్యదర్శిలు మర్రి వెంకట్ స్వామి, మిల్కూరి వాసుదేవ రెడ్డిలు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సోమవారం రోజున సిపిఐ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు ల కార్యదర్శులు పత్రిక సమావేశం ఏర్పాటు చేసినారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు లేనిపోని హామీలు ఇస్తూ మూడోసారి అధికారం చేపట్టాలని బిజెపి యత్నిస్తుందని దీన్ని అడ్డుకోవాలని కమ్యూనిస్టు కార్యకర్తలకు వారు కోరారు. గత పది సంవత్సరాలుగా ఉద్యోగాలు కల్పించకుండా నిరుద్యోగాన్ని పెంచి పోషించిందని, మతోన్మాదాన్ని మత రాజకీయ పరిపాలన కొనసాగిస్తుందని తీవ్రంగా విమర్శించారు.మతతత్వాన్ని రెచ్చగొట్టి మతం తోటి ఓట్లు వేయించుకోవాలని కుట్రకు బిజెపి పూనుకుందని వారు అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలన్నీటి దేశవ్యాప్తంగా ప్రైవేట్ పరం చేసిన చరిత్ర బిజెపి దేనిని ఎద్దేవా చేశారు. దేశంలో రైతు వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చి రైతాంగాన్ని ప్రాణాలు తీసుకున్న పార్టీ బిజెపి అని వందల రోజుల పాటు ఢిల్లీ నగరంలో నిరసనలు తెలిపిన రైతులపై తూటాలు పేల్చి వారికి మళ్లీ క్షమాపణ చెప్పిన చరిత్ర బిజెపి ప్రధాని నరేంద్ర మోడీదని వారు ఆరోపించారు. దేశంలో రైతు వ్యతిరేక కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చి ఎంతో ఎన్డీఏ కూటమిని ఓడించేందుకు ప్రతి ఒక్కరు సిద్ధం కావాలన్నారు. భారతదేశ సార్వభౌమత్వాన్ని లౌకికత్వాన్ని రాజ్యాంగాన్ని మార్చాలని బిజెపి చూస్తుందని ఒంటరిగా 400 సీట్లు గెలిస్తే రాజ్యాంగాన్ని మారుస్తామని అటువంటి ఆలోచనలు బిజెపి ఉందన్నారు. కుల వ్యవస్థ మత వ్యవస్థకు వ్యతిరేకంగా ఆనాడు అంబేద్కర్ తీసుకువచ్చినటువంటి చట్టాలను తీసివేయాలని కుట్ర బిజెపి చేస్తుందని బిజెపి ఆగడాలను అరికట్టాలంటే బిజెపిని చిత్తుచిత్తుగా ఓడిస్తేనే అది సాధ్యమవుతుందన్నారు. ఈ సమావేశంలోసిపిఐ సిపిఎం నగర కార్యదర్శులు కసిరెడ్డి సురేందర్ రెడ్డి, గుడికందుల సత్యంసిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు, పిట్టల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.లి

## ఎన్ హెచ్ఎం ల సమస్యలను పరిష్కరించాలి

**సూర్య సిరిసిల్ల టౌన్**



రాజన్న సిరిసిల్ల జిల్లాలో సిరిసిల్ల, జగిత్యాల ఎన్ హెచ్ ఎం ఆల్ కేడర్ సమావేశం సోమవారం రోజున కార్మిక భవన్ సుభాష్ నగర్ లో నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎన్ హెచ్ఎం ఔట్సోర్సింగ్ ఆల్ క్యాడర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ కన్నా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్ హెచ్ఎం లందరినీ రెగ్యులరైజ్ చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేయడమైనది.అదేవిధంగా సమాన పనికి సమాన వేతనం,ఉద్యోగ భద్రత,హెల్త్ కార్డులు,వేతనాల పెంపు చేయాలని అన్నారు.ఎన్ హెచ్ఎం ల ఆగిపోయిన వేతనాలను వెంటనే చెల్లించాలని కోరారు.ఈ సమావేశంలో కడారి రాములు,ఆద్య వేణు,జగిత్యాల జిల్లా ఎన్ హెచ్ఎం నాయకులు వెన్న మహేష్,సిరిసిల్ల జిల్లా ఎన్ హెచ్ఎం నాయకురాలు రాణి,జగిత్యాల సిరిసిల్ల జిల్లాల ఎన్ హెచ్ఎం ఆల్కాడర్స్ పాల్గొన్నారు.

## బిజెపి మెనిఫెస్టోతో ప్రజలకు ఒరిగేదేమీ లేదు

**- జెడ్పి ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్**

**సూర్య చిగురుమామిడి...**



బిజెపి పార్టీ విడుదల చేసిన ఎన్నికల మేనిఫెస్టోతో దేశ ప్రజలకు కొత్తగా ఒరిగేదేమీ లేదని కాంగ్రెస్ పార్టీ జెడ్పి ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్ ఎద్దేవా చేశారు. పది సంవత్సరాలుగా కేంద్రంలో అధికారంలో ఉండి గతంలో ఇచ్చిన హామీలను నెరవేర్చలేక పోయిందని, సామాన్య, నిరుపేద కుటుంబాలకు ఒరిగిందేమి లేదని విమర్శించారు. నిరుద్యోగ యువతకు 2 కోట్ల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పి యువతకు మొండి చేయి చూపింది. పీఎం గ్రామీణ ఆవాస్ యోజన కింద నిరుపేదలకు ఒక్క పక్కాఇల్లు నిర్మాణం చేపట్టలేకపోయిందన్నారు. నోట్ల రద్దుతో నల్ల ధనాన్ని వెలికి తీస్తామని సంపన్న కుటుంబాలకు వైట్ మనీగా మార్చుకునే అవకాశమిచ్చిందన్నారు. జన ధన్ పేర నిరుపేద కుటుంబాలకు బ్యాంకు ఖాతలు తెరిపించి ఆర్థిక సాధికారత కల్పిస్తామన్న మాటలు భూటకమేనన్నారు. దేశ సంపాదనంతా ఆదానికి, అంబానికి దోచిపెట్టింది. మతం పేరుతో యువత భవిష్యత్తులో విషం చిమ్ముతుందన్నారు. ఒకవైపు అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మార్చాలని కుట్రలు చేస్తున్న బిజెపి పార్టీ అంబేద్కర్ జయంతి రోజే మెనిఫెస్టోను విడుదల చేయడం ఆ మహనీయున్ని అవమాన పరిచడమేనన్నారు. దేశం కోసం ధర్మం కోసం అంటూ, రాముని పేరు చెప్పి మళ్ళీ అధికారంలోకి రావాలని చూస్తుందన్నారు. ప్రజలు. మోడీ మాయ మాటలను నమ్మబోరని, మళ్ళీ అధికారంలోకి రావడం కల్ల అని అన్నారు. దేశానికి ప్రత్యామ్నయం కాంగ్రెస్ పార్టీయేనని, కేంద్రములో అధికారంలోకి రావడం ఖాయమన్నారు.



సూర్య దినపత్రిక

www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

మంగళవారం 16 ఏప్రిల్ 2024




# అగ్నిమాపక వారోత్సవాలు

**సూర్య సిరిసిల్ల టౌన్**

తెలంగాణ రాష్ట్ర అగ్నిమాపక శాఖ నిర్వహిస్తున్న అగ్నిమాపక వారోత్సవాలు నేటి నుండి ప్రారంభమయ్యాయి. అగ్ని ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రజలకు



వివరిస్తూ పలు కార్యక్రమాలు చేపట్టారు. అగ్నిమాపక వారోత్సవాలు నేటి నుండి వారం రోజుల పాటు జరుగుతుండగా సిరిసిల్ల అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్,పాత బస్టాండ్ పరిసరా ప్రజలకు అగ్గి ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. అగ్నిమాపక సిబ్బంది ప్రమాదాల నివారణ కోసం పలు విన్యాసాలు చేశారు. ఇందులో అగ్నిమాపక కేంద్రం ఇంచార్జ్ నరసింహచారి మాట్లాడుతూ వారం రోజుల పాటు జరిగే ఈ వారోత్సవాల్లో ప్రమాదాల నివారణకు చేపట్టాల్సిన చర్యలపై అవగాహన కల్పిస్తామని అన్నారు. ప్రజలతోపాటు స్కూల్ విద్యార్థులకు ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్ర



త్తలు వివరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో లీడింగ్ ఫైర్ మాన్ మహిపాల్, ఆపరేటర్ నవీన్ కుమార్, ఫైర్ మెన్‌లు సాగర్ రెడ్డి, నాగరాజు, ప్రవీణ్ కుమార్, సాదిక్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ పార్లమెంట్ అడిషనల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ గా కూస రవీందర్

**సూర్య బోయినపల్లి**



కరీంనగర్ పార్లమెంట్ అడిషనల్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిగా కూస రవీందర్ నియమించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,పార్లమెంట్ ఇంచార్జి, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ఓ బి సి చేర్మెన్ నూతి శ్రీకాంత్ గౌడ్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యే మెడిపల్లి సత్యం ,కవ్వంపల్లి సత్యనారాయణ, పురమల్ల శ్రీనివాస్, మహేందర్ రెడ్డి, ప్రణవ్ బాబు లకు కృతజ్ఞతతో నాపై నమ్మకం తో నియమించినందుకు పార్టీ గెలుపుకు కృషి చేస్తాను. కరీంనగర్ పార్లమెంట్ అడిషనల్ ఇంచార్జ్ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు కూస రవీందర్ తెలిపారు.

## శ్రీ కాలభైరవ ప్రాణ ప్రతిష్ట మహోత్సవం





**సూర్య సిరిసిల్ల టౌన్**

సిరిసిల్ల శ్రీ భక్తాంజనేయ రుక్మిణి విఠలేశ్వర స్వామి ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీ కాలభైరవ ప్రాణ ప్రతిష్ట మహోత్సవం శ్రీ మధుసూ దనాన ంద సరస్వతి కరకమలములచే ఘనంగా నిర్వహించారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని గాంధీనగర్ శ్రీ భక్తాంజనేయ రుక్మిణి విఠేశ్వరస్వామి దేవాలయంలో శ్రీ కాలభైరవ ప్రాణ ప్రతిష్ట,విగ్రహ ప్రతిష్ట మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఈ కాలభైరవ దేవాలయంలో వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. మరోవైపు శ్రీ భక్తాంజనేయ రుక్మిణి వీలేశ్వర స్వామి దేవాలయ గోపుర ప్రతిష్ట నిర్వహించారు. కలశపూజ, కుంభాభిషేకం వంటి కార్యక్రమాలు జరిగాయి. నేటి ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఇట్టి దైవ కార్యక్రమాలు బ్రహ్మశ్రీ రాచర్ల రఘురామ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం చేపట్టారు. భక్తులు భారీగా తరలివచ్చి ఆ కాలభైరవ స్వామిని దర్శించుకొని తీర్థప్రసాదాలను స్వీకరించారు.

## కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించాలి

**- మద్దతు ధర పొందాలి అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్**

**సూర్య తంగళ్లపల్లి**



తంగళ్లపల్లి మండలంలోని జిల్లెల, అంకుసాపూర్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగో లు కేంద్రాలను అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ పరిశీలించారు. ఆయా కేంద్రాల్లో వసతులను పరిశీలించి, అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం తంగళ్లపల్లిలోని సప్తగిరి ఇండస్ట్రీని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. దళారులకు అడ్డుకట్ట వేసేందుకు, రైతులకు మద్దతు ధర అందించేందుకు ఈసారి ముందుగానే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని వెల్లడించారు. రైతులు తమ ధాన్యాన్ని తాలు, తప్ప లేకుండా, తేమ శాతం 17 ఉండేలా చూసుకుని కేంద్రాలకు తరలించాలని సూచించారు. ప్రభుత్వం గ్రేడ్ ఏ రకం ధాన్యానికి క్వింటాలుకు రూ.2203, గ్రేడ్ బీ రకానికి రూ.2183 నిర్ణయించిదని వెల్లడించారు. రైతులు తమ ధాన్యాన్ని శుభ్రంగా తీసుకువచ్చి, మద్దతు ధర పొందాలని తెలిపారు. జిల్లాలోని రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని, దళారులకు ధాన్యం విక్రయించవద్దని కోరారు. ఇక్కడ జిల్లా పౌర సరఫరాల అధికారి జితేందర్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల మేనేజర్ జితేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీల పెండింగ్ బిల్లులను విడుదల చేయాలి

**సూర్య సిరిసిల్ల టౌన్**




గత ప్రభుత్వ హయాంలో గ్రామాలలో చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని ఇల్లంతకుంట మండలం సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు చల్ల నారాయణ ప్రభుత్వాన్ని కోరారు. ఈరోజు సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చల్లా నారాయణ,గట్ల మల్లారెడ్డి,ముష్కం అమర్ మాట్లాడుతూ గత కేసిఆర్ ప్రభుత్వంలో గ్రామాలు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలని ప్రభుత్వం చేపట్టిన ప్రతి పనిని విజయవంతం చేసేందుకు తమ ఆస్తులను కుదువ పెట్టి పనులు చేయించామని అన్నారు. తెలంగాణ అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాల నే లక్ష్యంతో గ్రామాలలో అనేక సంక్షేమ పథకాలను తమ సొంత ఖర్చులతో చేయించామని చివరికి మా భార్యల పుస్తెలతాడును తాకట్టుపెట్టి పనులు చేయించామని ఆవేదన వ్యక్తం చేశారు. పాత బకాయిలు చెల్లించకపోవడంతో అనేకమంది సర్పంచులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి నెలకొందని వెంటనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్పందించి సర్పంచులకు రావాల్సిన పెండింగ్ బిల్లులను చెల్లించాలని వారు కోరారు. ఈ సమావేశంలో కాశం శ్రీనివాస్ రెడ్డి, కూనబోయిన బాలరాజు, ఎర్రవెల్లి మల్లయ్య,తిరుపతి రెడ్డి,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ స్టడీ సర్కిల్ ను సద్వినియోగం చేసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

**సూర్య సిరిసిల్ల టౌన్**





పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న ఎస్సీ విద్యార్థులు ఎస్సీ స్టడీ సర్కిల్ ను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ అనురాగ్ జయంతి పిలుపునిచ్చారు. సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ఎస్సీ స్టడీ సర్కిల్ ను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా స్టడీ సర్కిల్ లో విద్యార్థులకు కల్పించిన వసతి,బోజన సౌకర్యాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం స్టడీ సర్కిల్‌లోని విద్యార్థులతో మాట్లాడుతూ ఏమైనా సౌకర్యాలు అవసరం ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న ఎస్సీ విద్యార్థులు స్టడీ సర్కిల్ లోని సౌకర్యాలు సద్వినియోగం చేసుకోవాలని,పక్కా ప్రణాళికతో అభ్యసించి అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు. సిరిసిల్ల ఎస్సీ స్టడీ సర్కిల్ లో మొత్తం 100 మంది అభ్యర్థులలో 55 మంది యువకులు,45 మంది యువతులు ఉన్నారని, అభ్యర్థులకు స్టడీ మెటీరియల్ కోసం రూ. 2500, యువతి, యువకులకు ప్రతి నెలా రూ150, 100 లను మైంటనేన్స్ కోసం ఇస్తామని ఎస్సీ కార్పొరేషన్ ఈడీ వినోద్ కుమార్ తెలిపారు. ఆసక్తి,అర్హత ఉన్న అభ్యర్థులు స్టడీ సర్కిల్ లో సంప్రదించాలని సూచించారు. వీరి వెంట సూపరింటెండెంట్ మొహమ్మద్ అజాం తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద యువతి వివాహ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది

**సూర్య రుద్రంగి**



మండలకేంద్రానికి చెందిన ఎల్లా రాజయ్య-ఎంకమ్మ కుమార్తె ప్రమీల వివాహం సోమవారం రుద్రంగి శ్రీ బుగ్గ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో జరగగా నూతన దంపతులను ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే వివాహ వేడుకలకు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రమీల తల్లిదండ్రులు చిన్నప్పుడే అనారోగ్యంతో మరణించారని ప్రమీల నిరుపేదగా పెరిగిందని ఈరోజు ప్రమీల వివాహానికి తనవంతుగా పదివేల రూపాయల ఆర్థిక సాయం అందించడం జరిగిందన్నారు. పేద యువతికి దాతలు ముందుకు వచ్చి నిలబడి వివిధ రూపాల్లో ఆమెకు ఆర్థిక సంబంధించి ఆమె వివాహానికి తోడ్పడ్డ చాలా మంచి కార్యక్రమమని వారందరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

**వివాహ వేడుకలు హాజరైన ఎంపీపీ**

నిరుపేద ప్రమీల వివాహ వేడుకలు రుద్రంగి ఎంపీపీ గంగం స్వరూపారాణి-మహేష్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. తమ వంతుగా ప్రమీల వివాహానికి ఐదు వేల రూపాయల నగదును పట్టు వస్త్రాలు అందించారు. పేద యువతి వివాహానికి తమ వంతుగా ఆర్థిక సంబందించడం సంతోషంగా ఉందని ఎంపీపీ గంగం స్వరూపారాణి- మహేష్ అన్నారు.



## ఎన్నికల ప్రచారం షురూ

**సూర్య ఎల్లారెడ్డిపేట**



ఎన్నికల ప్రచారం షురూ అయింది. బిజెపికి ఓటు వేసి బండి సంజయ్ ను ఎంపీగా గెలిపించాలని బూత్ స్థాయి అధ్యక్షుడు సాయి కిరణ్ నాయక్ ప్రచారం చేస్తున్నారు. అబ్ కీ బార్ 400 పార్ అనే నినాదంతో బండి సంజయ్ ప్రచారం పోస్టర్లను అతికిస్తూ ప్రచారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వాణిజ్యసభ అధ్యక్షుడు సందుపట్ల రాజిరెడ్డి, రవి, శంకర్, శ్రీనాథ్, సాయి, స్వరూప, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లను వెంటనే ప్రారంభించాలి

**- సీఐటియు జిల్లా అధ్యక్షుడు ఎగమంటి ఎల్లారెడ్డి**

**సూర్య కోనరావుపేట**



కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తూకం వెంటనే ప్రారంభించాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఎగమంటి ఎల్లారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం కోనరావు పేట మండలం ధర్మారం గ్రామంలో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం రాశులు పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఇబ్బందులు పడుతున్న అధికారులు పట్టించుకోవడంలేదని ఆరోపించారు. ఎలాంటి కొర్రీలు లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ ప్రభుత్వం చెప్పినట్టుగా రైతులకు క్వింటాలుకు రూ.500 బోనస్ ఇవ్వాలన్నారు. ఇప్పటికైనా ధాన్యం తూకలను వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని లేదంటే సిఐటియు ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకుడు నక్క పరశురాములు, శివరాత్రి శ్రీనివాస్, బొంగు దేవయ్య, తంగళ్ళపల్లి ఎల్లయ్య,తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రంలో బిజెపిని గద్దె దించేందుకు ప్రజలు సిద్ధమయ్యారు

## - బిజెపి బీఆర్ఎస్ రెండు పార్టీలు దొందు... దొందే.. -ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

## - కాంగ్రెస్ పార్టీలో చేరిన రుద్రంగి జడ్పిటిసి గట్ల మీనయ్య, బీఆర్ఎస్ నాయకులు

**సూర్య రుద్రంగి**

కేంద్రంలో ప్రజా వ్యతిరేక విధానాలను అవలం బిస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించేం దుకు దేశ ప్రజలు సిద్ధమయ్యారని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. సోమవారం రుద్రంగి మండల జడ్పిటిసి గట్ల మీనయ్య, రుద్రంగి మాజీ సర్పంచ్ సావణపల్లి నారా యణ, పాల నర్సయ్య, కొమిరె ప్రశాంత్, ధర్నా రెడ్డి, తోపాటు బీజేపీ, బీఆర్ఎస్ నాయ కులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నచ్చి కాంగ్రెస్ పార్టీలో చేయడం జరిగింది అన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా తామంతా పనిచేస్తామన్నారు. 10 సంవత్సరాల బిఆర్ఎస్, బిజెపి పాలనలో రాష్ట్రానికి దేశానికి ఒరిగిందేమీ లేదన్నారు. పేద ప్రజలకు సంక్షేమ ఫలాలు అందాలన్నా బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరగాలన్న కేవలం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంతోనే సాధ్యమ న్నారు. అనంతరం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లా డుతూ ప్రజా జీవితంలో ఉంటూ ప్రజా సేవ చేస్తున్న ఇతర పార్టీలో నుండి నేడు కాంగ్రెస్ పార్టీలోకి రావడానికి స్వాగతిస్తున్నా నన్నారు. నేటి నుండి వారు కాంగ్రెస్ పార్టీ కుటుంబంలో సభ్యులుగా ఉంట ారని అన్నారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న



సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేస్తూ పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తున్న పార్టీ నాయకులకు కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో రుద్రంగి మండలం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి అత్యధిక మెజారిటీ వచ్చే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు, మణిపూర్ నుంచి ముంబై వరకు సుమారు పదివేల కిలోమీటర్లు పాదయాత్ర చేసిన సందర్భంలో రాహుల్ గాంధీకి ప్రజల నుండి వచ్చిన వినతులు సమస్యల పరిష్కారానికి రూపొందించి కాంగ్రెస్ మేనిఫెస్టో విడుదల చేయడం జరిగిందన్నారు. కేంద్రంలో మళ్లీ బిజెపి అధికార ంలోకి రావడానికి మత రాజకీయాలను చేయ డం దురదృష్టకరమన్నారు. గతంలో కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి నరేంద్ర మోడీ అనేక అబద్ధ హామీలు ఇచ్చారని జన్ ధన్ ఖాతాలో ధన్ ధన్ మనీ 15 లక్షలు వేస్తామని చెప్పి ప్రజలను మోడీ ప్రభుత్వం దేశ ప్రజలను మోసం చేశారన్నారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి నిరుద్యోగులను చదువుకున్న విద్యార్థులను అబద్ధపు హామీలతో మోసం చేశారన్నారు. మన్మోహన్ సింగ్ హయాంలో కాంగ్రెస్ ప్రభుత్వం లో పెట్రోల్ డీజిల్ రేట్లు ఎక్కువ ఉన్నాయని ధర్నాలు, రాస్తారోకోలు చేసి బిజెపి నాయకులు నేడు క్రూడ్ ఆయిల్ ధర తక్కువ ఉన్నాగాని పెట్రోల్, డీజిల్ ధరలను 100 రూపాయల పైకి తీసుకువచ్చిన ఘనత బిజెపి ప్రభుత్వానికి చెల్లిందన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం నిత్యవసర వస్తువుల ధరలు పెంచి సామా న్యులపై పెనుబారం మోపిందన్నారు. కేంద్రంలో బిజెపి చేసిన తప్పుని రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిందని లక్ష ఉద్యోగాలు ఇస్తానని మోసం దుయ్యబట్టారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు ఎలక్షన్ గా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సామ మోహన్ రెడ్డి, మండల అధ్యక్షుడు తూం జలపతి నాయకులు బైరి గంగ మల్లయ్య, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, చెలుకల తిరుపతి, తర్రె మనోహర్, కొమిరి శంకర్, కేసిరెడ్డి నర్సరెడ్డి, ఎర్రం గంగ నర్సయ్య, ధర్నా మల్లేశం, పల్లి గంగాధర్, గండి నారాయణ, పిడుగు లచ్చిరెడ్డి, మాడిశెట్టి అభిలాష్, మోతి నర్సయ్య, సనుగుల గంగాధర్, గంధం మనోజ్, తర్రే లింగం, పూదరి మహిపాల్, దయ్యాల శ్రీని వాస్, గుగ్గిళ్ళ వెంకటేశం, అక్కెనపల్లి శ్రీని వాస్, కట్కూరి దాసు, దావాల రవి, మారంపల్లి రాజ్ కుమార్, దువ్వాక గంగాధర్ తో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## పద్మశాలీలు వ్యాపారాలు చేసుకునేందుకు కృషి చేస్తా

### -ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్

**సూర్య-గోదావరిఖని:**

రామగుండం నియోజకవర్గంలోని పద్మశాలి కులస్తులు వ్యాపారాలు చేసుకునేందుకు పూర్తిస్థాయిలో కృషి చేస్తానని స్థానిక ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ హామీ ఇచ్చారు. ఈ మేరకు సోమవారం ఇక్కడి మార్కండేయ కాలనీ లక్ష్మీ ప్రసన్న గార్డెన్స్ లో పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ పాల్గొని మాట్లాడుతూ పద్మశాలీ సేవా సంఘం అభివృద్ధి కోసం ప్రభుత్వంతో ఒప్పించి ప్రత్యేక నిధులను కేటాయించడం జరుగుతుంది, ఇట్టి సేవా సంఘానికి సంబంధించి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో పద్మశాలీ కులస్తులు వ్యాపారాలు చేసుకునేందుకు ప్రభుత్వ పరంగా సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని చెప్పారు. సోడాలు, పచ్చళ్ళ సంఘం వారి జీవనోపాధి కోసం, ఇండ్లు లేని వారికి గృహాలను అందించడం జరుగుతుందని రాజ్ ఠాగూర్ భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ యైటింక్లయిన్ కాలనీ అధ్యక్షుడు, పద్మశాలీ సేవా సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గుండేటి రాజేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో పద్మశాలీ సేవా సంఘం, పోపా, మహిళా సంఘం, యువజన సంఘం ముఖ్య నాయకులు దాదాపు 200 మంది కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో పద్మశాలీ సేవా సంఘం అధ్యక్ష, కార్యదర్శులు బండారు రాయమల్లు, బూర్ల దామోదర్ తో పాటు టిడిపి, బీఆర్ఎస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు అనుమ రాజమల్లు, గుండేటి శంకర్, సిరిమల్ల జయరాములు, సిరిపురం మాణిక్యం, తాటికొండ రవీందర్, కానుగంటి నారాయణ, కన్నం ప్రభాకర్ వద్దేపల్లి దినేష్, మహిళా సంఘం నాయకురాలు మాటేటి మౌనిక, యువజన సంఘం నాయకులు మాటేటి సతీష్, వేణు తదితరులు ఉన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు కొలిపాక సుజాత, మహంకాళి స్వామి, బొంతల రాజేష్, ఎండి.ముస్తఫా, నాయకులు వెంగల బాపు, దాసరి ఉమ సాంబమూర్తి, పాతపల్లి ఎల్లయ్య, ప్రకాష్, తిప్పారపు శ్రీనివాస్, గట్ల రమేష్ అనుమ సత్యనారాయణ, అదెపు రవి, దేవేనపల్లి చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి గనుల వాటర్ ద్వారా త్రాగునీటి సరఫరాకు గల అవకాశాలను పరిశీలించాలి....

### - కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

సింగరేణి గనుల వాటర్ ద్వారా జిల్లాలో త్రాగునీరు సరఫరా చేసేందుకు గల అవకాశాలను పరిశీలించి నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులకు సూచించారు. సోమవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె. అరుణ్ శ్రీ తో కలిసి సింగరేణి బొగ్గు గనుల నుంచి పంప్ చేస్తున్న నీటిని త్రాగునీరుగా మలిచి సరఫరా చేసేందుకు గల అవకాశాలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో ఉన్న ఆర్జీ 1, ఆర్జి 2 , ఆర్జి 3 గనుల నుంచి ప్రతి రోజూ దాదాపు 132 ఎం.ఎల్.డి నీరు పంపింగ్ చేస్తున్నామని, వీటిలో సింగరేణి అవసరాలకు వినియోగించుకున్న తరువాత దాదాపు 100 ఎం.ఎల్.డి నీటిని వ్యవసాయ నిమిత్తం విడుదల చేయడం జరుగుతుందని అన్నారు. సింగరేణి ఆర్జి 1 నుంచి నీరు విడుదలయ్యే ఎర్ర చెరువు, నల్ల చెరువు, ఆర్జి 2 నుంచి నీరు విడుదలయ్యే జల్లారం వాగు, ఆర్జి 3 నుంచి నీరు విడుదలయ్యే బోక్కల వాగు నుంచి నీటిని త్రాగునీటి సరఫరా కు మళ్లించేందుకు గల అవకాశాలపై ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. సింగరేణి బొగ్గు గనుల నుంచి వచ్చే నీటిని ఆర్వో ప్లాంట్ ద్వారా శుద్ధి చేసి ప్రస్తుతం అందుబాటులో ఉన్న పైప్ లైన్ వ్యవస్థను వినియోగించుకుంటూ రామగుండం పట్టణం, పరిసర గ్రామాలకు త్రాగు నీటి సరఫరా చేసే అంశంపై సాధ్యాసాధ్యాలు గురించి ప్రతిపాదనలు రెండు, మూడు రోజుల్లో సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, ఈఈ మిషన్ భగీరథ గ్రిడ్ పూర్ణ చందర్, ఈఈ మిషన్ భగీరథ ఇంట్రా జి.శ్రీను, సింగరేణి అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ఐదేళ్లు అవకాశం ఇవ్వండి....కరీంనగర్ ను విద్యాహబ్ గా తీర్చిదిద్దుతా

### - కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు ఓట్లేసి తనను గెలిపిస్తే ఐదేళ్లలో కరీంనగర్ ను విద్యాహబ్ గా తీర్చిదిద్దుతానని...ప్రజలు ఐదేళ్లు అవకాశం కల్పిస్తే పార్లమెంట్ లో ప్రశ్నించే గొంతునవుతానని కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు.కరీంనగర్ 60వ డివిజన్ ప్రజలతో ఓ అపార్ట్ మెంట్ లో సమావేశం నిర్వహించారు. అనంతరం కరీంనగర్ జిల్లా కోర్టు ఆవరణలో న్యాయవాదులు, కక్షిదారులను కలిసి ఓట్లు అభ్యర్థించారు.ఈ సందర్భంగా బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ 2014 నుంచి 2019వరకు ఎంపీగా ఉన్న సమయంలో కరీంనగర్ కు ?వెయ్యి కోట్లతో స్మార్ట్ సిటీ తీసుకురావడం జరిగిందని పేర్కొన్నారు.



కొత్తపల్లి–మనోహరబాద్ రైల్వేలైన్ తీసుకువచ్చానని, మానేరు నదిపై తీగల వంతెన నిర్మాణం, మానేరు రివర్ ఫ్రంట్, ఐటీ టవర్, శాతవాహన యూనివర్సిటీ దగ్గర నైట్ లైట్ నిర్మాణం చేయడం జరిగిందని పేర్కొన్నారు. టీటీడీ నుంచి ?25 కోట్ల నిధులు తెచ్చి పది ఎకరాల్లో తిరుమల తిరుపతి దేవస్థానం నిర్మాణం చేయడం జరుగుతుందన్నారు.బండి సంజయ్ ఐదేళ్లలో ఐదు రూపాయలు కూడా తీసుకురాలేదని...ఒక్క గుడి తేలేదు..ఒక్క బడి తేలేదని పేర్కొన్నారు. ఐదేళ్లలో కనీసం బండి సంజయ్ నవోదయ పాఠశాల కూడా తీసుకురాలేకపోయాడని...బండి సంజయ్ కి పదవి మీద ధ్యాస ఉంది కాని...ప్రజల సమస్యలు పరిష్కరించ డంలో లేదన్నారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలు ఆశీర్వదించి పార్లమెంట్ కు పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మేయర్ సునీల్ రావు, మాజీ జడ్పీ చైర్మన్ తుల ఉమ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ. రామకృష్ణ రావు, మాజీ పౌరసఫరాలశాఖ కార్పొరేషన్ చైర్మన్ రవిందర్ సింగ్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు చల్ల హరిశంకర్, కార్పొరేటర్ వాల రమణారావు, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించాలి...

### - జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

**సూర్య సిరిసిల్ల టౌన్**

ప్రభుత్వ పాఠశాలలో అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా చేపట్టే అభివృద్ధి పనులు వెంటనే ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ అనురాగ జయంతి వేములవాడ,సిరిసిల్ల పట్టణ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలను క్షేత్రస్థాయిలో తనిఖీ చేసి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టే అభివృద్ధి పనులను పరిశీలించారు.ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీటి సౌకర్యం, తరగతి గదుల మైనర్,మేజర్ మరమ్మత్తులను, నిరుపయోగంగా ఉన్న టాయిలెట్లను ఉపయోగంలోకి తీసుకు రావడం, బాలికల కోసం అదనపు టాయిలెట్ల నిర్మాణం,తరగతి గదికి విద్యుత్ సౌకర్యం కల్పన వంటి మౌలిక వసతులను అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా జూన్ 10 వరకు పూర్తిచేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని కలెక్టర్ అన్నారు.అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టే పనులకు నిధులు ఎప్పటికప్పుడు చెల్లించడం జరుగుతుందని,అభివృద్ధి పనుల ప్రతిపాదనలో 20 శాతం మేర నిధులు పనులు ప్రారంభించిన వెంటనే మంజూరు చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ పర్యటనలో డి.ఈ.ఓ రమేష్ కుమార్,వేములవాడ మున్సిపల్ కమిషనర్ అవినాష్,ఇంజనీరింగ్ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## క్వారీల నుంచి ఇసుకను ఎవరు దోసుకుపోతున్నరో

# కాంగ్రెస్ వాళ్లే జవాబు చెప్పాలే

### - ఇసుక లారీలతో ధ్వంసం అవుతున్న రోడ్లను పరిశీలించిన జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్

**సూర్య మంథని**

ఆనాడు అసెంబ్లీ ఎన్నికల సమయంలో తాత ముత్తాతల ఆస్తిలాంటి ఇసుకను దోచుకుపోతున్నారని మాట్లాడిన అప్పటి కాంగ్రెస్ అభ్యర్థి, ప్రస్తుత మంత్రి ఈనాడు ఇసుకను ఎవరు దోచుకుపోతున్నారో ప్రజలకు వారే జవాబు చెప్పాలని మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ డిమాండ్ చేశారు. ఇసుక లారీలతో ధ్వంసమైన మంథని పెద్దపల్లి ప్రధాన రహదారిని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో అనేక అబద్దాలు చెప్పిన మంత్రి ఈనాడు ఇసుక అక్రమ తరలింపుపై ఎందుకు స్పందించడం లేదని అన్నారు. ఇసుక లారీలు,క్వారీల ద్వారా 30 తారీఖున కోట్లు వస్తాయని ప్రచారం చేసిన మంత్రి ఎన్నికల్లో వంద కోట్లు ఎట్లా ఖర్చు చేశాడని, అంత పెద్ద డబ్బు ఎక్కడి నుంచి వచ్చాయని ప్రశ్నించారు. అధికారంలో ఉన్నప్పుడు ఒక రకంగా అధికారంలో లేనప్పుడు మరో రకంగా మాట్లాడటం సిగ్గు చేటు అని ఆయన అన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం, ఎమ్మెల్యేగా, జెడ్పీ చైర్మన్‌గా ఉన్న తనపై అనేక అబద్దాలు, అసత్య ప్రచారాలు ఆరోపణలు చేసి ఈ సమాజానికి దూరం చేశారని, అట్టడుగు కుటుంబం నుంచి పైకి వస్తే ఓర్వలేక అనేక అబద్దాలతో ప్రజలకు దూరం



చేశారని ఆయన వాపోయారు. ఇసుక క్వారీలు, లారీలు నావేనని ప్రచారం చేశారని, ఈనాడు వందల కొద్ది అక్రమంగా ఓవర్ లోడ్‌తో వెళ్తున్న లారీలన్నీ ఎవరివని ఆయన అన్నారు. వంద టన్నుల బరువు వెళ్లినా చెదిరిపోకుండా రోడ్ల నిర్మాణం చేస్తే నాలుగు నెలలు గడువక ముందే వంద టన్నుల కంటే ఎక్కువ బరువుతో ఇసుక లారీలు వెళ్తున్నాయని, దీంతో రోడ్డు మొత్తం పగిలిపోతుందని తెలిపారు. అధికారులకు, పోలీసులకు ఫిర్యాదు చేస్తే అక్కడక్కడ ఒకటి రెండు లారీలను పట్టుకుంటున్నారని, కానీ వందల కొద్ది లారీలు ఓవర్‌లోడ్ తో వెళు్తన్నాయని ఆయన ఆరోపించారు. మంథని నియోజకవర్గంలో పదేళ్ల పాటు ప్రజలకు అనేక సేవలు, అభివృద్ధి చేసినా మూడు ఓట్లు లేని కుటుంబం ఇంత పెద్ద సమాజానికి మాయమాటలు, అబద్దాలు చెప్పి అధికారం చెలాయిస్తోందని ఆయన ఆరోపించారు. గత ప్రభుత్వంలో నీళ్ల కింద ఇసుక వృధాగా పోవద్దని, కేసీఆర్ సర్కార్ ఇసుక తీసి ప్రజల అవసరాలకు వినియోగించడంతో పాటు ప్రభుత్వ ఖజానాకు డబ్బులు జమ చేసిందని తెలిపారు. ఈనాడుమాత్రం ఇసుక క్వారీలు లారీల డబ్బులు కాంగ్రెస్ నాయకుల జేబుల్లోకి వెళ్తున్నాయని, నియోజకవర్గంలో ఇసుక, బియ్యం, స్క్రాప్, బెల్లం దందాలకు కాంగ్రెస్ నాయకులు ఇంచార్జీలుగా వ్యవహరిస్తే మంత్రి సోదరుడు నాయకత్వం వహిస్తున్నాడని ఆయన ఆరోపించారు. ఈ ప్రాంతంలో రౌడీయిజానికి దోపిడికి కాంగ్రెస్ నాయకులు బ్రాండ్ అంబాసిడర్‌లుగా నిలుస్తున్నారని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు గడుస్తున్నా తనపై చేసిన ఆరోపణలు రుజువు చేయడం లేదని, ఇసుక క్వారీలు, లారీలు ఆగడం లేదని, అధికారంలో ఉండి ఒక్క మంచి హెూదాలో ఉండి కూడా ఇసుక రవాణాను ఎందుకు ఆపుతలేరని ఆయన ప్రశ్నించారు. ఇసుక రవాణాను ఆపాలని సుల్తానాబాద్‌లో అన్ని పార్టీలు నాయకులు దీక్ష చేస్తున్నారని, అదే తరహాలో మంథనిలో కాంగ్రెస్ నాయకులు దీక్ష చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు వేగోళపు శంకర్ గౌడ్, తగరం శంకర్ లాల్, తిరుపతి, కాఇత సమ్మయ్య, గొబ్బూరి వంశీ, ఆసిఫ్, ఇర్ఫాన్ లు పాల్గొన్నారు.

## వడదెబ్బతో వ్యవసాయ కూలి మృతి

**సూర్య ముత్తారం**

వడదెబ్బతో వ్యవసాయ కూలీ మృతి చెందడం జరిగింది. ముత్తారం మండలం ఓడేడు గ్రామానికీ చెందిన వ్యవసాయ కూలీ మొగిలి రవి 45 సంవత్సరాలు. మానేరు అవతల టేకుమట్ల మండలం కలికోట శివారులో గల పొలం వద్దకు మోటరు వేద్దామని ఉదయం ఐదు గంటలకు వెళ్లి మధ్యాహ్నం మూడు గంటల వరకు ఇంటికి రాకపోయేసరికి కుటుంబ సభ్యులు పొలం వద్దకు వెళ్లి వెతకగా మానేరు వాగులో కింద పడి ఉండటం గమనించి కొన ఊపిరితో ఉన్న రవిని చూసి ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మరణించడం జరిగినదని కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడికి భార్య రాజేశ్వరి, కూతురు, కొడుకు రాకేష్ ఉన్నారు.

## బ్యాంకులో ఆధార్ సర్వీస్ సెంటర్ ఎత్తివేత

**- ఇబ్బందుల్లో ప్రజలు**

**సూర్య, సెంటినరీ కాలనీ**




సెంటినరీ కాలనీ లోని ఎస్ బి ఐ బ్యాంకు లో ఏర్పాటు చేసిన ఆధార్ సెంటర్ ను ఎత్తివేశారు. ఈ ఆధార్ సెంటర్ ఎత్తివేతతో ప్రజలు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రజల సౌకర్యార్థం 17 సెప్టెంబర్ 2018 లో ఆధార్ సర్వీస్ సెంటర్ ను ఏర్పాటు చేశారు. సింగరేణి ఉద్యోగుల తో పాటు జేఎన్టీయూ కళాశాల, చుట్టుపక్కల అనేక గ్రామాలు ఉండటంతో వారి అందరి సౌకర్యార్థం ఆధార్ సెంటర్ ను ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో గత సంవత్సరం డిసెంబర్ మొదటి వారం నుంచి ఆధార్ సెంటర్ మూతపడింది. ఆధార్ సెంటర్ నిర్వాహకునికి సరిగ్గా జీతం ఇవ్వకపోవడం, పిఎఫ్ కోత విధించక పోవడంతో ఆధార్ ఏజెన్సీ తో నిర్వాహకునికి విభేదాలు ఏర్పడ్డాయి. దీంతో ఈ ఆధార్ సెంటర్ మూతపడింది. దీంతో ఆధార్ సర్వీస్ సెంటర్ మూత పడటంతో స్థానికంగా తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ విషయం పై బ్రాంచి మేనేజర్ కొక్కుల రవీందర్ ను వివరణ కోరగా ఆధార్ సర్వీస్ సెంటర్ మూతపడి ఇబ్బందులు ఏర్పడుతున్నాయని, తిరిగి తెరిపించాలని ఏజెన్సీ కి లేఖ వ్రాశామని అన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల కిరణ్

**సూర్య మంథని**

పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీలోకి పలు పార్టీల నాయకులు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరుతు న్నారు. సోమవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని స్వరూప గార్డెన్ లో పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో మంథని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, మండల రైతు బంధు సమితి అధ్యక్షుడు, ఆకుల కిరణ్ తో పాటు మంథనికి చెందిన పలువురు రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సమక్షంలో కాంగ్రెస్ గూటికి చేరారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో మార్కెట్ కమిటీ మాజీడైరెక్టర్, టిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు పెండం రాజేష్, జంజర్ల రాజు,ఎం.రాజిరెడ్డి, చింతకింది సత్తయ్య, చింతనిప్పుల రవి, ఆకుల వేణు, విజయ్, అజయ్, ఆకుల సందీప్, గుంజపడుగు రాజు, తుర్తీ.విక్రమ్, కిషోర్, దుబ్బాక సాగర్, తుండ్ల రఘు, పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

## భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**

భవన నిర్మాణ కార్మికుల సమస్య లను పరిష్కరించాలని భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు చిలువేరు స్వామి సోమవారం కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ లేబర్ ఆఫీసర్ శ్యాముల్ జాన్,మరియు అసిస్టెంట్ కమిషనర్ లేబర్ ఆఫీసర్ కోల ప్రసాద్ లను కోరారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా లోని వారి కార్యాలయంలో కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ లేబర్ ఆఫీసర్ శ్యాముల్ జాన్,మరియు అసిస్టెంట్ కమిషనర్ లేబర్ ఆఫీసర్ కోల ప్రసాద్ లను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. అనంతరం అధ్యక్షుడు స్వామి మాట్లాడుతూ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. అధికారులు సానుకూలంగా స్పందించి కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలను త్వరగా పరిష్కరిస్తామన్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ బైరి శంకర్, కోశాధికారి ఎస్కే.షరీఫ్ పాల్గొన్నారు.

## రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**

రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని మం థని ఆర్డీవో హనుమ నాయక్ అన్నారు. రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో వరి ధాన్య కొనుగోలు కేంద్రాన్ని ఆర్డీవో హనుమ నాయక్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో హనుమ నాయక్ మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని, తాగునీటి సమస్య లేకుండా చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచనలు చేశారు. ఆయన వెంట తహసీల్దార్ బోర్కర్ రాంచందర్ రావు, డిప్యూటీ తహశీల్దార్ రాకేష్, మరియు ఐకెపి సిబ్బంది పాల్గొన్నారు.

### ఎంపిగా ఉన్న సంజయ్ ఎనాడైన

# మన ప్రాంత సమస్యల పై మాట్లాడారా

### - మతం, ప్రాంతం పేరిట రెచ్చగొట్టే బిజెపిని ఒడిద్దాం - అక్రమాలకు పాల్పడ్డ బి ఆర్ ఎస్ ను తరిమెద్దాం

### - తాండ్రియాల తాజా మాజీ సర్పంచ్ వంద మంది తో చేరిక

**సూర్య - కథలాపూర్**

మన కరీంనగర్ ఎంపి గా ఉన్న బండి సంజయ్ ఏనాడైనా మన ప్రాంతం సమస్యలపై మాట్లాడారా అని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మండి పడ్డారు. మండలంలోని తాండ్రియాల తాజా మాజీ సర్పంచ్ గాడిల గంగా ప్రసాద్,తుర్తి మాజీ సర్పంచ్ మట్కం గంగా భూమయ్యలు భారాస పార్టీ నుంచి వంద మంది తో ఎమ్మెల్యే ఆద్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఐదేళ్ల కాలంలో బండి సంజయ్ కలిగోట సూరమ్మ ప్రాజెక్ట్ గురించి మాట్లాడలేదని ఎపుడు చూసిన మతం, ప్రాంతం పేరిట ప్రజలను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడమే అజెండా గా పెట్టుకున్నారని ఎద్దేవా చేశారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని నిరుద్యోగులను,జన్ ధన్ ఖాతాలో ధన్ ధన్ మని రూ: 15 లక్షలు వేస్తామని ప్రజలను మోడీ ప్రభుత్వం మోసం చేసిందని అన్నారు. ఆనాడు మన్మోహన్ సింగ్ ప్రధాని హయాంలో పెట్రోల్, డీజిల్ ధరలు ఎక్కువగా ఉన్నాయని ధర్నాలు,రాస్తారోకోలు చేసినా బిజెపి ప్రభుత్వం, నేడు క్రూడ్ అయిల్ ధరలు తక్కువగా ఉన్న పెట్రోల్,డీజిల్ ధరలు వంద రూపాయలకు పైగా తీసుక వచ్చి న ఘనత బిజెపి ప్రభుత్వానికే చెల్లిందని అన్నారు. నల్ల చట్టాలను తీసుక వచ్చి దేశంలోని రైతులను ఇబ్బందులకు గురిచేసారని, వెనక్కి తీసుకోవాలని ఆందోళనలు చేసిన రైతులపై రబ్బరు బుల్లెట్లు ప్రయోగించారని అన్నారు.



కలిగోట సూరమ్మ ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టాలని ప్రతి నెల 22 తారీఖు న అనేక రకాల ఆందోళనలు చేశామని, అప్పటి పిసిసి, ఇప్పటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ధర్మపురి ఎమ్మెల్యే అ డ్లూరి లక్ష్మణ్ కుమార్ లు కలిగోట సూరమ్మ ప్రాజెక్ట్ ను సందర్శించిన ఆనాటి ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రభుత్వం స్పందించలేదని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే మొదటి ప్రాధాన్యతగా శ్రీపాద ఎల్లంపల్లి పెట్టారని, సూరమ్మ ప్రాజెక్ట్ ను త్వరలోనే పూర్తి చేస్తామని, అందులో భాగంగానే కుడి, ఎడమ కాలువ నిర్మాణానికి సర్వేలు జరుగుతున్నాయని చెప్పారు. గతంలో రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని ఇపుడు ప్రజా పాలనలో 200 యూనిట్ల వరకు ఉచితంగా ఇస్తున్నామని, ఆనాడు రైతులకు మద్దతు ధర కల్పిస్తూ గ్రామాలలో కోనుగోలు కేంద్రాలను ప్రారంభించింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని గుర్తు చేశారు.రూ 500 కే గ్యాస్ సిలెండర్, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, ప్రతి ఒక్కరికీ మెరుగైన వైద్యం కోసం ఆరోగ్యశ్రీ పథకం కింద రూ:10 లక్షల వరకు పెంచడం జరిగిందని అన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే పని దినాలను పెంచుతూ రూ: 400 రూపాయలు ఇస్తామని అన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలను, బిజెపి వైఫల్యం ప్రజల్లోకి తీసుకెళ్ళాలని బిజెపి, అవినీతి,అక్రమాలకు పాల్పడ్డ బి ఆర్ ఎస్ పార్టీలకు బుద్ధి చెప్పాలని, రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపునకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం మాజీ సర్పంచ్ గంగా ప్రసాద్ మాట్లాడుతూ బారాస పార్టీని వీడి కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతూ, అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పనులను చూసి, అనునిత్యం ప్రజలతో మమేకమై అభివృద్దే అజెండాగా పని చేస్తున్న బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి ఆది శ్రీనివాస్ ఆద్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం గర్వంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నాగరాజు , బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అజీమ్ ,పిసిసి కార్య వర్గ సభ్యుడు తోట్ల అంజయ్య, అల్లూరి దేవ రెడ్డీ, ఉరుమడ్ల చారి,చెదలు సత్యనారాయణ, భైర మల్లేష్, భైర దేవ్ యాదవ్, జవ్వాజి చౌదరి, ఆదిరెడ్డి,కాటిపల్లి భూమరెడ్డి, కట్ట శంకర్,వెగ్యరపు శ్రీహరి, అల్లకొండ లింగం గౌడ్, పులి హరి ప్రసాద్,న క్కనర్సయ్య, పంజాల మారుతి, పాను గంటి శ్యామ్, మండలోజి నరేష్ చారి, ఆమేటి ప్రేమ్ తదితరులు ఉన్నారు.